



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY






సంపుటి 10 | సంచిక 189 | కర్నూలు | బుధవారం ఆగష్టు 06 2025


పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

**పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు**
**సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చేయొద్దు**
**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**





అమరావతి,ఆగస్టు 5:(శ్రీచక్ర) పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు- సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు- వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటు-ంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటు-ంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలని అన్నారు. ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల కుటు-ంబాలకు ఉన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్న చిన్న వ్యాపారాలను మరింత పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు కొందరు ముందుకొస్తున్నారు. నేను 250 కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాంఅని సీఎం చంద్రబాబు తెలిపారు.

# నేడు ఎపి కేబినేట్ సమావేశం

## ఉచిత బస్సు పథకంపై చర్చ



అమరావతి,ఆగస్టు5(శ్రీచక్ర) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది.. సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించిఆమోదంతెలపనుంది..ముఖ్యంగా.. ఎంతోకాలంగా ఎదురుచూస్తోన్న మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోంది.. కేబినెట్ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా పేరు ఖరారు చేసి ప్రకటన చేయనుంది ప్రభుత్వం.. పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు.. నాలా చట్ట సవరణకు సంబంధించి కేబినెట్ లో చర్చిస్తారు.. ఎల్ఆర్ఎస్.. బీఆర్ఎస్ పై కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.. సీఎం అండ్ టీం సింగపూర్ టూర్ పై చర్చించనుంది మంత్రివర్గం.. ఇక, కేబినెట్ సమావేశం తర్వాత తాజా పరిణామాలపై సీఎం చంద్ర బాబు మంత్రులతో చర్చించను న్నారు..లిక్కర్ కేసులు.. నగదు బయ టపడడం.. అరెస్ట్ లకు సంబంధించి కూడా చర్చించనున్నారు.. కాగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళ లందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు సిద్ధమైంది కూటమి ప్రభుత్వం.. దీనిపై ఇప్పటికే అధికారులు ఎ-క్సై-÷-సజ్ పూర్తి చేశారు.. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ సౌకర్యం కల్పించబోతున్నారు.. మొత్తం బస్సుల్లో 74 శాతం బస్సులున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ కేటగిరీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడి ంచారు..

# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు

**25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ**
**రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే యోచన**
**వయసుపైబడ్డ వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు**
**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**




విశాఖపట్నం,ఆగస్ట్5(శ్రీచక్ర) : రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఏటీ-ఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు- పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు- చెప్పారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు- తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు- తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు-, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు- ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరకులు అందజేస్తున్నామని చెప్పారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, నుంచి 30 వరకు ఇంటివద్దే అందిస్తున్నామని వివరించారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకు సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లాం. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి ఫేజ్-2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం.

# పట్టాలు ఇస్తామని మాట ఇచ్చాం... నిలబెట్టుకుంటున్నాం

**సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నాం**
**పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్**





కర్నూలు,ఆగస్టు 5 (శ్రీచక్ర): మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం గూడెం కొట్టాల వారికి పట్టాలు పంపిణీ చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం అశోక్ నగర్ నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో గూడెం కొట్టాల లో అత్యంత ఖరీదైన ఒక ఎకరం స్థలంలో 150 మందికి జీవో ఎంఎస్ నెంబర్:30 ప్రకారం ఇళ్ల పట్టాలను ప్రస్తుతం రెవెన్యూ శాఖ తరపున ఇస్తున్నామని ఆ తరువాత రిజిస్టర్డ్ పట్టాలను వారి పేరు మీద అందజేస్తామని మంత్రి టి.జి.భరత్ తెలియజేశారు. రాష్ట్రంలో ఈ జీవో నెంబర్ 30 ని జనవరి 2025 నెలలో ఇచ్చిన ప్రకారం మొదటి సారి మంత్రి నారా లోకేష్ గారి నియోజకవర్గం మంగళగిరి లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి కర్నూలులో ఇళ్ల పట్టాలు ఇచ్చి రికార్డ్ సృష్టించడం జరిగిందని మంత్రి తెలియజేశారు.దీనిని ఇంత త్వరగా కార్యరూపంలో పెట్టడం వెనక కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ బి.నవ్య,ఆర్డిఓ తహసీల్దార్ ల కృషి ఉన్నదని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు మీకు కాలువలు, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు స్తంభాలు, రోడ్లు మున్సిపాలిటీ వారి ద్వారా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేశారు. ప్రజలు గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు చాలా కష్టాలు, నష్టాలు అనుభవించారని దానిని గుర్తుపెట్టుకుని 164 సీట్లతో మా ప్రభుత్వాము ఏర్పాటుకు మద్దతు ఇచ్చి వారికి బుద్ధి చెప్పారని తెలియజేశారు. ప్రజలకు (మిగతా 2లో )

# ప్రజల మధ్య బర్త్ డే వేడుకలు జరుపుకోవడం నా అదృష్టం..

## కర్నూల్లో ఘనంగా టీజీ భరత్ జన్మదిన వేడుకలు

3



# సంపాదకీయం

## ట్రంప్ తెంపరితనం...

ట్రంప్ నాలుక ఎప్పుడు మడతెట్టేస్తాడో ఎవరికీ తెలియదు.. ఏం మాట్లాడుతాడో అర్థం కాదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అమెరికా తప్ప ఇతర ఏ దేశంపైన అయినా తన నోటిదూల వ్యక్తం చేస్తుంటాడు. తాజాగా భారత్ పైనే అదే అసహనాన్ని వెళ్లగక్కాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేరుపొందిన భారతదేశాన్ని "డెడ్ ఎకానమీ" అని ఆయన వ్యాఖ్యానించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఈనేపథ్యంలో అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ వేగవంతమైన ఆర్థిక వృద్ధి, స్వతంత్ర విదేశాంగ విధానం, ఆంక్షలను ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది. భారత ప్రధాని నరేంద్రమోదీ నాకు మంచి మిత్రుడు. భారత్ అమెరికాకు మంచి మిత్ర దేశం.. రెండు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారంతోపాటు సైనిక సహకారం బాగుంది' ఇదీ మొన్నటి వరకు ట్రంప్ పలికిన చిలుక పలుకులు. కానీ, ఇప్పుడు భారత్ అన్నా.. మోదీ అన్నా ట్రంప్ నిప్పులు చెరుగుతున్నారు. ఉరిమి చూస్తున్నారు. భారత్‌తో దోస్తీ కటీఫ్ చేసి.. పాకిస్తాన్‌తో మిత్రుత్వం పెంచుకుంటున్నారు. ఇక ప్రతీకార సుంకాలు భారీగా విధించారు. దీంతో భారత్, పాక్ సంబంధాలు దెబ్బతింటున్నాయి. అసలు ట్రంప్‌కు కోపం ఎందుకు అన్న చర్చ జరుగుతోంది. భారత్, అమెరికా మధ్య సంబంధాలు చారిత్రకంగా సమతుల్యంగా సాగుతున్నప్పటికీ, ఇటీవలి కాలంలో డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా, భారత్‌పై కోపంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. భారత్ ఆర్థిక వృద్ధి, విదేశాంగ విధానం, వాణిజ్య ఒప్పందాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు ఈ ఉద్రిక్తతకు కారణాలుగా కనిపిస్తున్నాయి. అమెరికా డెయిరీ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయడానికి నిరాకరించడం ట్రంప్ కోపానికి ఒక ముఖ్య కారణం. చైనా అమెరికా డెయిరీ ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో, భారత్‌ను కొత్త మార్కెట్‌గా చూసిన అమెరికా, ఈ విషయంలో నిరాశకు గురైంది. అమెరికాలో పశువులకు మాంసాహార ఆహారం ఇవ్వడం వల్ల ఉత్పత్తి అయ్యే పాల ఉత్పత్తులు భారత సాంస్కృతిక, ఆహార ఆచారాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని తిరస్కరించారు. ట్రంప్ దీనిని అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు అడ్డంకిగా భావించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం అమెరికాకు మరో కీలక సమస్యగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తున్న దేశంగా భారత్‌ను అమెరికా దృష్టిలో ఉంచింది. ఈ యుద్ధం ఆగితే ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలను స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ ఆలోచనకు భారత్ అడ్డంకిగా కనిపిస్తోంది. భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, తన శక్తి అవసరాలను స్వతంత్రంగా నిర్వహించుకునే ప్రయత్నంగా ఉన్నప్పటికీ, అమెరికా దీనిని తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలకు వ్యతిరేకంగా భావిస్తోంది. పాకిస్తాన్‌లోని అణ్వాయుధాలపై అమెరికా పెట్టిన నియంత్రణ ఆపరేషన్ సిందూర్ ద్వారా బహిర్గతమవడం అమెరికాకు, ముఖ్యంగా ట్రంప్‌కు తీవ్ర ఆఘాతం కలిగించింది. ఈ ఆపరేషన్ ద్వారా అమెరికా రహస్య ఎజెండా బయటపడడంతో, భారత్ దాని విదేశాంగ విధానంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ సంఘటన భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో అమెరికా పాత్రను ప్రశ్నార్థకం చేసింది, ఫలితంగా ట్రంప్ భారత్‌పై కోపాన్ని మరింత పెంచింది. భారత్?పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపివేయడంలో తామే కీలక పాత్ర పోషించామని ట్రంప్ పదే పదే చెప్పుకుంటున్నారు. భారత్ ప్రధాని మోదీ ఈ విషయంలో మూడో దేశం జోక్యం లేదని పార్లమెంటులో స్పష్టం చేశారు. ఈ ప్రకటన ట్రంప్ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసింది. భారత్ ఈ స్వతంత్ర ధోరణి, అమెరికా ఆధిపత్య ఆలోచనలకు వ్యతిరేకంగా ఉండటం ట్రంప్ కోపానికి మరో కారణంగా మారింది. అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో తన షరతులను రుద్దేందుకు ప్రయత్నించినప్పటికీ, భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడంలో దృఢంగా ఉంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ భారత ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ విధించారు. అయితే, భారత్ ఈ ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఒప్పందాలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ ధోరణి ట్రంప్‌కు మరింత కోపం తెప్పించింది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుండటం అమెరికాకు ఒక సవాలుగా మారింది. భారత్ ఎదుర్కొనే సామర్థ్యం ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఫోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో అమెరికా ఆంక్షలను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లే, ప్రస్తుతం కూడా భారత్ ఈ ఆంక్షలను బలంగా ఎదుర్కొంటోంది.

## పట్టాలు ఇస్తామని మాట ఇచ్చాం... నిలబెట్టుకుంటున్నాం

మెదటిపేజీ తరువాయి...

ఇచ్చిన వాగ్ధానాల మేరకు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15న మహిళలందరికీ రాష్ట్రమంతా తిరగే వెసులు బాటుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలియజేశారు. టిడ్కో గృహాలను ఈ సంవత్సరం చివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, జగన్నాథ్ గట్టు లో గల ఇండ్లను కూడా అందుబాటులోకి తెస్తామని, అలాగే టీవీ9 కాలనీ ఇండ్లు మరియు కర్నూలు నగరంలో చాలా సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ మంత్రి భరత్ గారు జీవో 30 వచ్చినప్పటినుండి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ 40 సంవత్సరముల నుండి నివాసం ఉంటున్న గూడెం కొట్టాల వాసులకు ఈ సంవత్సరం జనవరి లో ఇచ్చిన జీవో 30 ప్రకారం వారికి ఇళ్లపట్టాలను అందించే చర్యలు చేపట్టేందుకు తీవ్రంగా



కృషిచేసి మాకు అన్ని విధాల సహకరించి ఈరోజు 150 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయించారని రేపటినుండి ఆ స్థలాలు మీ సొంతమని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 30 ప్రకారం గూడెం కొట్టాలలో 150 మందికి ప్రస్తుతం రెవెన్యూ పట్టాలు ఇస్తున్నామని ఆ తర్వాత రిజిస్టర్ పట్టాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు




మక్తుమ్ బీ మరియు హుస్సేన్ బీ మాట్లాడుతూ మేము గత 40 సంవత్సరాలు నుండి ప్రతి ప్రజా ప్రతినిధిని ఇళ్ల పట్టాలు ఇవ్వండి అని వేడుకున్నాము కానీ ఎవరు మాకు న్యాయం చేయలేదు. యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ గారు వాగ్దానం చేశారు, ఇప్పుడు మంత్రి టి. జి.భరత్ గారు మరియు అధికారులు మాకు న్యాయం చేశారని మంత్రికి, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా 150 మందికి మంత్రి అధికారుల చేతులు మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్డిఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు గూడెం రాజశేఖర్, మనోజ్ ప్రజలు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం లాగా మాటలు చెప్పే ప్రభుత్వం కాదు...,

**టిడిపి ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్...,**
**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి చేసే నాయకుడు మా...చంద్రబాబు నాయుడు...,**

కోట ఆగస్టు 5 (శ్రీ చక్ర ): సుపరిపాలనలో తొలి అడుగు టిడిపి ప్రచారంలో భాగంగా కోట మండలం రుద్రవరం లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కి రుద్రవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,నన్నిమేల శ్రీనివాసులు ముదిరాజ్,యల్లసీరి. కిష్టయ్య ,బట్టా వెంకటేశ్వర్లు యాదవ్ , యల్లసీరి.ముత్యాలయ్య,పున్నేపల్లి మల్లికార్జున్ యాదవ్ ,యల్లసీరి రమణయ్య,చీరా వీరయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. రుద్రవరం పంచాయతీ నందు 5 లక్షల రూపాయలతో నిర్మించిన అఅ రోడ్ ను ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభించారు. ఊనుగుంటపాలెం వద్ద ఉన్న పాఠశా లను సందర్శించి స్కూల్లో శిథిలావ్యవస్థలో ఉన్న భవనమును పరిశీ లించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చర్యలు తీసుకుం టామని పాఠశాల ఉపాధ్యాయులు కు చెప్పారు. అదేవిధంగా గూలి



పంచాయతీ లో చంద్రశేఖరపురం నందు ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ గోడల పంచాయతీలో 755 పింఛన్లు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద 28000 అందించామని, అన్నదాత సుఖీభవ క్రింద 278 మందికి గాను 19 లక్షల 46వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. వెలుగు కార్యాలయం నుండి డ్వాక్రా మహిళా గ్రూప్ సభ్యులకు 20 లక్షల రూపాయల చెక్కును అందించారు. గత ప్రభుత్వం లాగా మాటలు చెప్పే ప్రభుత్వం మాది కాదని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి చేసే నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఏడాది పాలనలో ఏం చేశారో, ముందు ఏం చేయబోతున్నారో పలు అంశాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. రుద్రవరం గ్రామంలో కూటమి పాలన పట్ల ప్రజల నుంచి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు అద్భుతమైన స్పందన రావడం జరిగింది. సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, జిల్లా రైతు విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి.కోటేశ్వరరావు,వాకా విజయభాస్కర్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,ఎంపీటీసీ సభ్యులు దారా. సురేష్,శంషుద్దీన్,నౌషద్,శ్రీధర్ రెడ్డి,పాదర్తి కోటేశ్వర్ రెడ్డి,మద్రి పోలయ్య , నాయబ్,కోట మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్,షేక్.మస్తాన్ భాష,షేక్.అబ్దుల్లా,మహిళ నాయకురాలు సిద్ధప రెడ్డి పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం

**బి.ఎన్ కండ్రిగ మండల మీట్‌లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**
**డ్వాక్రా మహిళలకు రూ.2.93 కోట్లు స్త్రీనిధి చెక్కులు పంపిణీ**
**రైతులకు అన్నదాత సుఖీభవ రూ.3.25 కోట్లు పంపిణీ**
**సీఎం చంద్రన్న చిత్రపటానికి రైతులు,మహిళలు పాలాభిషేకం**




బి ఎన్ కండ్రిగ,ఆగస్టు05(శ్రీచక్ర): తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, బుచ్చనాయుడు కండ్రిగ మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుచ్చి నాయుడు కండ్రిగ మండల సాదారణ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వెలుగు కార్యాలయం లో అక్క చెల్లెమ్మలకు రూ.2.93 కోట్లు శ్రీనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. తదుపరి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాత సుఖీభవ మండల మెగా చెక్కు రూ.3.25 కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రాష్ట్రంలోని రైతుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగక ముందే ఎన్నికల్లో




ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి తమ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల నుండి శభాష్ అనిపించుకున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. త్వరలో గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు 3 సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు చొప్పున ఇంటి పట్టాలను ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్ర పటానికి మహిళలు,అన్నదాతల తో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా అక్షర పురుషోత్తమ మందిర ఆవిష్కరణ

తిరుపతి,ఆగస్టు 05(శ్రీచక్ర):జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో మూడు రోజుల భాష్యోత్సవ జాతీయ సదస్సు,అక్షర పురుషోత్తమ మందిర ఆవిష్కరణలో ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ కంభం పాటి హరిబాబు,ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొన్నారు.వి శ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి, రిజిస్ట్రార్ .కె.వెంక టనారాయణరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనతరం విశ్వవిద్యాలయంలోని హెరిటేజ్ కారిడార్ నందు నూతనంగా నిర్మించిన శ్రీస్వామినారాయణ సంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిరాన్ని ముఖ్యాతిథులు ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విశ్వవి ద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తితో,బాప్స్ ముఖ్యాధ్యక్షులు పూజ్యశ్రీ సాధు భద్రేశదాస్ స్వామితో కలిసి ప్రారంభించారు. అనంతర శ్రీజగన్నాథ మందిరంలో పూజాకా ర్యక్రమానంతరం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన సభాకార్య క్రమంలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి. యస్.ఆర్ క్రిష్ణమూర్తి అతిధులకు స్వాగతభాషణం చేసి ప్రత్యేక సన్మానం చేశారు. విశ్వవిద్యాలయం ద్వారా సంస్కృతాభివృద్ధికి విశేష కృషిచేస్తున్నామని, విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ కార్యక్ర మాలను వివరించడం జరిగింది. తదనంతరం అనుగ్రహ భాషణం మహామహోపాధ్యాయ పూజ్యశ్రీ సాధుభద్రేశదాస్ స్వామి వారిచే చేయడం జరిగినది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి




మాట్లాడుతూ.. భారతీయ సనాతన ధర్మం ఎంతో మహత్త్వపూర్ణమైనదని వివరించారు. ధర్మంలోనే మానవజీవనం ఉందని, అందువల్ల ధర్మం ఎంతో ముఖ్యమైనదని వివరించారు. ధరించబడేదే ధర్మం అని, ధర్మమూలం ఇదం జగత్తు అని వివరించారు. సంస్కృత భాష ధర్మానికి మూలమని, భారతీయ జ్ఞాన పరంపర సంస్కృత భాషలోనే నిగూఢమై ఉన్నదని వివరించారు. నీతిశాస్త్రం, ధర్మశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సర్వవిధదార్మికాంశాలు ఇందులోనే ఉన్నాయని వివరించారు. భారతదేశాన్ని మరలా విశ్వగురు స్థానాన్ని సాధించడం కొరకు విశేషకృషి భారతప్రభుత్వం ద్వారా జరుగుతుందని వివరించారు. సెంటర్ ఫర్ హిందూ స్టడీస్, స్పిరిచ్యువల్ కారిడార్స్, సంస్కృత విధ్యార్థులకు ప్రతేక స్కాలర్ షిప్స్ మొదలగు విషయాలను వివరించారు. ముఖ్యాతిథులు ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ సంస్కృత భాష భాషకాదని మానవున జీవనాన్ని నడిపించే లివింగ్ లెగసీ అని తెలియజేశారు. మా గ్రామమైన తిమ్మసముద్రంలో సంస్కృత ఓరియంటల్ కళాశాల ఉండేదని, సంస్కృతాన్ని చక్కగా అక్కడ భోధించేవారని గుర్తుచేశుకున్నారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ,భారతాధి గ్రంధాలు ఈ భాషలోనే ఉన్నవని, అటువంటి దేవభాషను అధ్యయన-అధ్యాపనం చేసేటువంటి ఈ విశ్వవిద్యాలయానికి రావడం ఆనందదాయకమని హర్షాన్ని వ్యక్తం చేశారు. సంస్కృతంలో వైజ్ఞానికం దాగిఉందని దానికి చాలా ఉదాహరణలు ఉన్నాయని రామసేతు, బ్రహ్మాస్త్రం, పాశుపతాస్త్రం మొ.నిర్మాణాలు సంస్కృతలోని వైజ్ఞానికతను తెలియజేస్తామని వివరించారు. అంతేకాకుండా సంస్కృతంలోని పాణినీయ వ్యాకరణం నేటి కంప్యూటేషనల్ లిన్గ్విస్టిక్స్ మరియు ఆధునిక ఏ.ఐ కి ఎంతో ఉపయోగకరమని వివరించారు. ఆర్కిటెక్చర్ నిర్మాణం, వాస్తు మొ విషయాలు సంస్కృతంలో దాగి ఉన్నాయని వివరించారు. అటువంటి గొప్ప భాషను అందరూ చక్కగా అధ్యయనం చేసి ముందుకు వెళ్ళాలని సూచించారు. అనంతరం విశ్వవిద్యాల యం లోని అధ్యాపకులను శ్రీస్వామినారాయణ సంప్రదాయ అక్షరపు రుషోత్తమ ధామ్ నూఢిల్లీ అధ్యక్షులు పూజ్యశ్రీ సాధు భద్రేశదాస్ స్వామి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.రాణీ సదాశివ మూర్తి, సభాసంచాలకులు శ్రీపరమాచార్య గురుకుల కేంద్రం డైరెక్టర్ ప్రొ.కె. గణపతిభట్, థింక్ ఇండియా్ పండా, డిజాస్టర్ మేనేజ్మెంట్ వైస్-ప్రెసిడేంట్ ఉత్తరాఖండ్ శ్రీ.వినయ్ కె.రుహెల్లా,పి.ఆర్.ఓ ప్రొ.వి.రమేష్ బాబు ,ఎ.పి.ఆర్. విభిన్న డీన్స్,విభాగాధ్యక్షులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# శ్రీ మఠంలో ప్రముఖ సినీ నటుడు సాయికుమార్




మంత్రాలయం, ఆగస్టు 5,(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ప్రముఖ తెలుగు, కన్నడ నటుడు సాయికుమార్ మంగళవారం వచ్చారు. ఆయన మఠం అధికారులు ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు, జ్ఞాపికను ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, వ్యాసరాజాచార్, ద్వార పాలక అనంత ఆచార్, ప్రకాష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో తల్లిపాలు వారోత్సవకార్యక్రమాలు,




ఎమ్మిగనూరు, ఆగస్టు, 5 (శ్రీ చక్ర ):- పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు ముర్రుపాలని అదే మొదటి టీకా అని ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రీ రామరక్షా అని ఎమ్మిగనూర్ ఐసీడియస్ ప్రాజెక్ట్ పరిధిలో ఆగస్టు ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా కలగట్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రము నందు సిడిపిఓ సఫరున్నిసా బేగం సమక్షంలో, అదేవిధంగా సూపర్ వైజర్ నీలమ్మ సమక్షంలో కూడా పిల్లల తల్లుల సమావేశం నిర్వహించి తల్లి పాలు గల ప్రాముఖ్యత గురించి బాలిక తల్లులకు, గర్భవతులకు క్లుప్తంగా వివరించారు.తల్లి కాన్పు అయినా వెంటనే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని అదే బిడ్డకు మొదట టీకా అని చెప్పడం జరిగినది.తల్లి పాలలో ఉన్న పోషకాలు బిడ్డకు ఎ పాలలో దొరకవు అని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు తల్లికి కూడా శరీరకంగా,మానసికంగా, ఆర్థికంగా రక్షణ కూడా లభిస్తుందని తెలిపారు.ప్రతి గర్భిణీ స్త్రీ ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించే విధానం గురించి ప్రతి ఒక్క తల్లికి ప్రతి ఒక్క గర్భవతులకి అవగాహనా కల్పించారు. పుట్టిన ప్రతి బిడ్డకు 6 నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మల్టీ, హెల్త్ వర్కర్స్, మరియు అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో వెలగని వీది దీపాలు -భయభ్రాంతులకు గురవుతున్న భక్తులు



మంత్రాలయం, ఆగస్టు 5, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం లో గత వారం రోజులుగా వీది దీపాలు వెలగడం లేదు.విద్యుత్ దీపాలు వెలుగక పోవడంతో భక్తాదులు భయ భ్రాంతులకు గురి అవుతున్నారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు మంత్రాలయంకు వస్తున్నారు. అయితే రాఘవేంద్ర కూడలి వద్ద నుంచి బస్టాండ్ వరకు నేషనల్ హైవే లో ఉన్న విద్యుత్ దీపాలు వెలుగక పోవడంతో భక్తాదులు రాత్రి వేళ భయంకరమైన చీకటిలో బస్టాండ్ కు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాఘవేంద్ర కూడలి నుంచి బస్టాండ్ కు ఎలా వెళ్లాలో అర్థం కాక భయ భ్రాంతులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీది విద్యుత్ దీపాలు పై సంబందిత అధికారులు చొరవ తీసుకుని విద్యుత్ దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

మంథని ఆగస్టు5, మంథని ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎండి.సల్మాన్ ను మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.లక్కేపూర్ గ్రామానికి చెందిన ఎండి.సల్మాన్ మంథని మండలం ట్రాలీ ఓనర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఓటింగ్ ద్వారా భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందని ఇలాంటి ఉన్నతమైన పదవులు మరెన్నో పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆర్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్ బాబు, సూరయ్య పల్లి యూత్ ప్రెసిడెంట్ విజయ్, ఎరుకల సురేష్, పోరండ్ల రంజిత్, ఆర్ల విఖిల్ తదితరులు పాల్గొన్నారు

# పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి

**21, 25వ వార్డులకు యథావిధిగా తాగునీటి సరఫరా**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





కర్నూలు, ఆగస్టు 5 (శ్రీచక్ర): దేవనగర్ సమీపంలో అదనపు రైల్వే లైన్ పనుల కారణంగా దెబ్బతిన్న మున్సిపల్ 400 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన సమస్య ప్రదేశానికి వెళ్లి, మరమ్మత్తు పనులను పరిశీలించారు. అంతకన్నా ముందు 2వ వార్డులో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లు చేస్తున్న నోడల్ అధికారి, సచివాలయ కార్యదర్శుల వద్దకు వెళ్లారు. వారితో మాట్లాడి పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేవనగర్ సమీపంలో కెసి కెనాల్, రైల్వే లైన్ మధ్యలో మున్సిపల్ 400 ఎంఎం పైప్‌లైన్ ఉందని, సోమవారం రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతుండగా అకస్మాత్తుగా పైప్‌లైన్ పగిలిపోయిందన్నారు. వెంటనే పైప్‌లైన్ మరమ్మత్తు పనులను ప్రారంభించి మంగళవారం సాయంత్రానికి పూర్తి చేశామన్నారు. ఫలితంగా 21, 25 వార్డుల్లో తాగునీటి సరఫరా బుధవారం నుండి యథావిధిగా జరుగుతుందని వెల్లడించారు.కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిఈఈలు గిరిరాజ్, నరేష్, ట్యాబ్ ఇంస్పెక్టర్లు రఫి, మాధవస్వామి, శానిటేషన్ ఇంస్పెక్టర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఆగస్టు 05 (శ్రీచక్ర): జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలంలోని కాల్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ లకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామాల్లో జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీ నిధులను వినియోగించి తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.. కాల్వ గ్రామంలో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ కింద కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో 90 కిలో లీటర్లు, 40 కిలో లీటర్లు కెపాసిటీ కలిగిన రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను నిర్మించడం జరుగుతోందన్నారు..ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి కాల్వ గ్రామ ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమానికి, జిల్లాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. కాల్వ గ్రామ ప్రజలు ట్యాంక్ ఏర్పాటుకు హర్షం వ్యక్తం చేస్తూ పాణ్యం ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ లు కాల్వ గ్రామంలో ఉన్న కోనేటి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం టిటిడి బోర్డు మెంబర్ అక్కడే ఉన్న కోనేరు ను చూపించి, కోనేరు లో నీటిని నింపి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు..కోనేరు అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు మండల స్పెషల్ అధికారి మరియు డ్వామా పిడి వెంకటరమణయ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు,ఆర్డబ్ల్యూఎస్ డిఈ అమల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మధ్య బర్త్ డే వేడుకలు జరుపుకోవడం నా అదృష్టం..

**రాష్ట్ర మంత్రి టీజీ భరత్**
**కర్నూల్లో ఘనంగా టీజీ భరత్ జన్మదిన వేడుకలు**









కర్నూలు, ఆగస్టు 5(శ్రీచక్ర): ప్రజల మధ్య బర్త్డే వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్ లో మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు, వివిధ పార్టీల నాయకులు బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ లోని వివిధ వార్డుల్లో తిరుగుతూ నాయకులు ప్రజలతో కలిసి బర్త్డే వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అన్నదానం, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.×ప్రత్యేక పూజలు మంత్రి టీజీ భరత్ స్వగృహంలో వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆ తర్వాత జిల్లా గోరక్షణ మహా సంఘం గోశాలలో టీజీ భరత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు నమస్కారం చేసి ప్రదక్షిణలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఓల్డ్ బస్టాండులోని ఓపెన్ ఎయిర్ థియేటర్ లో పాస్టర్లు ప్రార్థన చేసారు. అనంతరం చిన్న అమ్మవారి శాలలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.×సేవా కార్యక్రమాలుపెద్ద మార్కెట్ లోని చేపల మార్కెట్ వద్ద టీడీపీ నాయకులు చేపల రమేష్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని మహిళలు, వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. డి.వి.ఆర్ సంస్థల తరుపున గోశాలకు ట్రాక్టరును మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా వెంకటేశ్వర రెడ్డి అందించారు. అనంతరం సి.క్యాంపులో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆ తర్వాత శ్రీరామ్ నగర్లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్ట్రెచర్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మౌర్య ఇన్ లో పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్లను మహిళలకు మంత్రి టీజీ భరత్ పంపిణీ చేశారు. అంతకుముందు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1, 2, 10, 11, 12, 48, 49, 50, 51, 52 వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. గజమాల వేసి అనంతరం కేక్ కట్ చేయించారు. జమ్మిచెట్టు ప్రాంతం, సి.క్యాంపు టీజీవీ కళా క్షేత్రంలో ప్రాంతంలో వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి టీజీ భరత్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. 4, 5, 6, 7, 8, 9, 14, 15, 16, 17, 18, 22, 23, 24, 25 వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రి టీజీ భరత్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలో వేశారు.

# ఆదాయం పెంచి.. అభివృద్ధి చూపిస్తాం

**స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటాం**
**కీలక అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**





కర్నూలు, ఆగస్టు 5 (శ్రీచక్ర): మున్సిపల్ కార్పొరేషన్‌కి ఆదాయాన్ని పెంచి, వాటితో నగరాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం ఆయన, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి రెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి కీలకమైన మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా 13వ వార్డు ఆనంద్‌థియేటర్ ఎదురుగాహంద్రీనది వద్ద రూ.15 లక్షలతో పాకెట్ పార్కులో పచ్చదనం ఏర్పాటుకు,2వవార్డులో క్రెడాయ్ అధ్వర్యంలో గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే 19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పన్నుల మీదే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ వనరుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మరో పెట్రోల్ పంప్‌ను ఏర్పాటు చేశామని, కార్పొరేషన్ వాహనాలు కూడా ఇక్కడి ఇంధనాన్నే వినియోగించుకోవడం ద్వారా ప్రజాధనాన్ని ఆదా చేయవచ్చన్నారు. ఆనంద్ థియేటర్ ఎదురుగా హంద్రీ నది ఒడ్డున మునుపు డంప్ ఏర్పడి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఉండేదని, ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి పాకెట్ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటికే గ్రావెల్, ఫెన్సింగ్ పనులు పూర్తి అయ్యాయని, త్వరలో పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తు ఆహ్లాదంగా, ఆకర్షణీయంగా ×గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాంపాత నగరంలో పురాతన కట్టడమైన గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చి, పరిసరాల ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తమ విజ్ఞప్తి మేరకు క్రెడాయ్ సంస్థ గడియారం ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని, ముందుగా రూ.20 లక్షలతో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.×కల్లూరు ప్రాంత రూపురేఖలు మారుస్తాంకల్లూరు అర్బన్ రూపురేఖలను మారుస్తామని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు.16వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోరూ.50కోట్లప్రత్యేకనిధులతో మౌలిక వసతుల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధుల ఆలోచనల మేరకు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నమన్నారు. కార్పొరేషన్‌కి ఆర్థిక వనరుల సమకూర్చేందుకు ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని కొనియాడారు. క్రెడాయ్ సంస్థ గడియారం ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని కమిషనర్ పేర్కొన్నారు.

# హామీలను అమలు చేయని ప్రభుత్వం టిడిపి

పోరుమామిళ్ల , పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల పంచాయితీ బుచ్చంపల్లి గ్రామంలో మరియు ముసలిరెడ్డిపల్లి(పంచాయతీ) ముసలిడిపల్లి గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, కవలకుంట్ల మాజీ సర్పంచ్ అడ్వకేట్ ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు.రాజీవ్ భాషా. మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు. నారాయణ. పీరయ్య. పెరుగు రామయ్య. సుబ్బరాయుడు. తిరుపతయ్య. కోల్లయ్య . కృష్ణారెడ్డి.ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎలక్షన్లకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారంలోకి రావటం జరిగిందని. సూపర్ సిక్స్ పథకాల్లో గత సంవత్సరంలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఇంతకుముందు జగనన్న ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాల కార్యక్రమాన్ని పూర్తిచేయడం జరిగిందని ఇప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారని. ఇప్పుడు బాధపడుతున్నారని. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం. అభివృద్ధికి తొలి అడుగు అని మళ్ళీ ప్రజల్లోకి కరపత్రాలు తీసుకొని రావడం జరుగుతున్నదని. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయని. విద్యుత్ చార్జీలు పెరిగాయని.విద్య. వైద్యం. వ్యవసాయం. పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు లు అప్పుల పాలై అవస్థలు.పడుతున్నారని. గత ప్రభుత్వంలో రైతులకు మంచి గిట్టుబాటు ధర లు ప్రభుత్వం కల్పించిందని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పుడు అలా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

## పట్టణంలో కనిపించని ఆహ్లాదం నేటికీ కలగానే మిగిలిన పార్కు ఏర్పాటు :సిపిఎం

ఆత్మకూరు : మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు పార్కులు, ఉద్యానవనాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిఏ. రణధీర్ అన్నారు. మంగళవారం పట్టణంలో పార్కు ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ కమిషనర్ రమేష్ బాబు గారికి, కో ఆప్షన్ మెంబర్ రషీద్ గారికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీగా మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరికి శారీరక మానసిక ప్రశాంతతో పాటు మానసికోలాసం ఎంతో కీలకము ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 55వేల జనాభా దాటిన ఒక్క పార్కు లేకపోవడం విచారకరమన్నారు. ఆత్మకూరు మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీ స్థాయికి 2011లో పెరిగింది 202021 మధ్య పురపాలక సంఘంగా మారింది జిల్లాలో దాదాపు అన్ని పురపాలకల్లో మాదిరి పెద్దది కాకపోయినా చిన్నపాటి పార్కు ఏదో ఒకటి ఉంది. ఆత్మకూరులో ప్రజలకు మాత్రం పార్కు కలగానే ఉండిపోయిందని అన్నారు. పార్కు ఏర్పాటు చేస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రకటించిన ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణానికి ఊరు బయట దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో అతిథి హోటల్ వెనక ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలకే పరిమితమైంది తప్ప ఆచరణకు నోచుకోలేదని ఉదయం సాయంకాలం వేళల్లో శారీరక వ్యాయామాల్లో తో పాటు వాకింగ్ వంటివి చేసుకుంటూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న తమ కోరిక ఎప్పుడు నెరవేరుతుందో అని ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆత్మకూర్ పురపాలికగా మారి 13 సంవత్సరాల అవుతున్న పార్కు ఏర్పాట్లు కాగితాలలో తప్ప క్షేత్రస్థాయిలో వాస్తవ రూపం దాల్చడం లేదన్నారు పిల్లలను సరదాగా బయటకు తీసుకు వెళ్ళాలేక పోతున్నారు పట్టణంలో పార్కు లేకపోవడంతో సెలవు దినాల్లో ఎక్కడికైనా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి పట్టణ ప్రజలకు నెలకొంది అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో పార్కు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ సురేంద్ర, జి నాగేశ్వరావు, ఎన్ వీరన్న, నాయకులు మహమ్మద్, గణపతి,సామేలు, రైట్ భాష, చాంద్, ముర్తుజావలి,ఫారుక్, సలీం, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి..


**గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..**

**ఆళ్లగడ్డ సీఐ మురళీధర్ రెడ్డి**

ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మందిరాల నిర్వాహకులు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రూరల్ సీ.ఐ. దాది మురళీధర్ రెడ్డి తెలిపారు. తమ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రూరల్ పరిధిలోని చాగలమర్రి, ఆళ్లగడ్డ మండలం, ఉ య్యాలవాడ, దొర్నిపాడు మండలాలలో ఈనెల 27 న ఉత్సవాలు ప్రారంభమై 29న నిమజ్జనంతో ముగుస్తాయనిరూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ శాఖ నియమ నిబంధనలను వివరించడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అపసృతులకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద, ఊరేగింపు రోజున డీ.జే లకు అనుమతులు లేవని రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు.పోలీసు శాఖ నియమ నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ మురళీధర్ రెడ్డి హెచ్చరించారు.

# మత్తు పానీయాలకు యువత జీవితం చిత్తు కాకూడదు

**మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం ఆత్మ హత్యలను అరికడుదాం అనే అంశంపై గ్రామంలో విద్యార్థుల చేత ర్యాలీ**







కుబీర్, ఆగస్టు 5 (శ్రీచక్ర): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం మంగళవారం కుబీర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో " మత్తుకు యువత చిత్తు కాకూడదు" అనే అంశంపై వ్యాసరచన, ఉ పన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పండరి హాజరయ్యారు. సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్ వ్యవహారించారు. ఈ సందర్భంగా పండరి మాట్లాడుతూ "మాదకద్రవ్యాలు - వాటి పరిణామాలు" అంశంపై గ్రామంలోనీ, ప్రధాన కూడలిలలో అవగాహన కల్పించడానికి భారీ ర్యాలీ నిర్వహించామన్నారు. " మత్తు పదార్థాల వల్ల యువత - జీవితం చిత్తు చేసుకోవద్దని " గంజాయి,గుట్కా, బీడీ, సిగరెట్, తంబాకు, కొకైన్ వంటి వ్యసనాలకు లోనట్టయితే, జీవితాలు గుల్లవుతాయని, సంసారం నాశనం అవుతుందని, ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటాయని, శారీరక, మానసిక రోగాలు వచ్చి, కుటుంబ సభ్యులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులందరూ 24 క్యారెట్స్ బంగారం లాంటి వారని, మీారందరూ అలాగే ఉండిపోకూడదని, నగగా మారితేనే అందమని, అలా నగగా మారాలంటే'' అవుసలి కొలిమిలో ''అగ్నికి కాలాలని, కరగాలని,అవుసలి వారి చేతి సుత్తేతో దెబ్బలు తినాలని అప్పుడే నగగా మారి మనకు అందం ఇస్తుందని అన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలతో కలిగి ఉండాలని సూచించారు. యువత కూడా బంగారు నగల మెరుస్తారని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకు వస్తారని తెలియజేశారు. అనవసరంగా చలనచిత్రంలో కదిలే బొమ్మలను చూసి, వారికి ఫ్యాన్స్ కావడం, మన ప్రాణాలను పోగొట్టుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. చిత్రంలో కనబడే వారు నిజమైన హీరోలు కాదని, అహర్నిశలు నెలల తరబడి కుటుంబాన్ని వదిలేసి ఎక్కడో ఇతర రాష్ట్రాలలో చల్లటి చలిలో, ఎండలో, వర్షంలో కంటికి కునుకు లేకుండా మనల్ని రక్షిస్తున్న ఆర్మీ జవాన్లు నిజమైన హీరోలని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, అనేక పండుగల సందర్భంగా ఇలా, పండగ పబ్బాలకు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, లా అండ్ ఆర్డర్" శాంతి భద్రతలను అనునిత్యం కాపాడుతున్న పోలీసులు రియల్ హీరోస్ అన్నారు. మన కోసం పాఠాలు చెప్పడానికి వస్తున్న ఉపాధ్యాయులు రియల్ హీరోస్ అని తెలియజేశారు. ఈరోజు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛ వాయును పీల్చుకొని హాయిగా బ్రతుకుతున్నామని, అనవసరమైన వ్యసనాలకు గురైనట్లయితే, హాస్పిటల్లో మంచానికి పరిమితం కావలసి వస్తుందని, ప్రతి గంటకు వేలకు వేల రూపాయలు చెల్లించవలసి వస్తుందని, తల్లిదండ్రులు ఉన్న భూమిని, ఇల్లును అమ్ముకోవాల్సిన పరిస్థితిని వస్తుందని అన్నారు. ఇటువంటి పరిస్థితులు రాకుండా, జాగ్రత్తగా, క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు. నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ తల్లిదండ్రి యందు దయలేని పుత్రుండు పుట్టనేమి వాడు గిట్టనేమి - పుట్టలోని చెదలు పుట్టదా గిట్టదా విశ్వదాభిరామ వినురవేమ'' అంటూ తల్లిదండ్రుల గొప్పతనాన్ని పద్యాల రూపంలో చక్కగా వర్ణించారు. ఏమయి అయిషి కొడుకులు ఏమైపోతున్నారు చేతికి వచ్చిన కొడుకులు కొడుకులు - ఏమైపోతున్నారు , అనేక చక్కని కవిత్వాన్ని వినిపించి ఔరా! అనిపించుకున్నారు. ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ విద్యార్థులకు మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో చక్కటి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కుబీర్ మండల మాజీ విద్యా కమిటీ సభ్యుడు నాగేష్ మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్ ఉపాధ్యాయ బృందం, అతిథులు, గ్రామస్తులు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఉక్కు..ఎవరి హక్కు...

విశాఖపట్టణం, ఆగస్టు 5, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు సంబంధించి అదే అస్పష్టత కొనసాగుతోంది. ఒకవైపు ప్రైవేటీకరణ చేయమని చెబుతూనే.. పెట్టుబడులు ఉపసంహరించుకుంటామనే సంకేతాలు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఒకవైపు విశాఖ స్టీల్ ఉత్పత్తి పెంచేందుకు గాను భారీగా ఆర్థిక సాయం ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ప్రైవేటీకరణ ఉండదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ చట్టసభల్లో మాత్రం ప్రైవేటీకరణ తప్ప మరో గత్యంతరం లేదన్నట్లు మాట్లాడుతోంది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం కూడా అసాధ్యమని చెబుతోంది. ఒకవైపు రాష్ట్రానికి వస్తున్న కేంద్ర ప్రతినిధులు ప్రైవేటీకరణ ఉండదని చెబుతున్నారు. పార్లమెంటుకు వచ్చేసరికి భిన్న ప్రకటనలు చేస్తున్నారు. దీంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మికులు. అయితే కేంద్ర ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తుండడం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. ఏదైనా నిర్ణయం కరెక్ట్ గా ఉండాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అయితే తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి.. తాము వెనక్కి తగ్గే యోచనలో లేమని విషయాన్ని స్పష్టం చేసింది కేంద్రం. 100% పెట్టుబడుల ఉపసంహరణ ఉంటుందన్న క్యాబినెట్నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి వెల్లడించింది. ఏపీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నలకు గాను కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.' విశాఖ స్టీల్ ప్లాంట్లో 100% పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేసే ప్రతిపాదన లేదు. ఇప్పటివరకు ప్లాంట్లో 1017 మంది ఉద్యోగులు టిఆర్ఎస్ కు దరఖాస్తు చేశారు. అదే సమయంలో కేంద్రం అందించే 11 వేల కోట్ల సాయానికి సంబంధించి ఇప్పటివరకు రూ.984 కోట్లు విడుదల చేసినట్లు కూడా మంత్రి తెలిపారు. ఒకవైపు సెయిల్ లో విలీనం లేదని చెబుతున్నారు. పెట్టుబడుల ఉపసంహరణ తప్పదని తేల్చేశారు.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. కేంద్రం నుంచి అనేక రకాల ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ప్రైవేటీకరణ అంశం బయటకు వచ్చిన నాటి నుంచి కార్మికులతో పాటు అసంతృప్తి వ్యక్తం అయింది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లోవిలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రం లీకులు ఇచ్చింది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ మనుగడ సాధించాలంటే సెయిల్ లో విలీనం చేస్తే మంచిదనే ఆలోచనకు వచ్చింది. అయితే అటువంటి ప్రక్రియ ఏమీ జరగలేదు. 11 వేల కోట్ల రూపాయలకు పైగా సాయం ప్రకటించినా.. ఇప్పటివరకు 1000 కోట్లు కూడా మంజూరు చేయలేదు. మరోవైపు విశాఖ స్టీల్ నష్టాల బారి నుంచి బయటపడేందుకు స్టీల్ ప్లాంట్ కు చెందిన 1500 నుంచి 2000 ఎకరాల భూములను ఎన్ ఎం డి సి కి విక్రయించే ప్రతిపాదనలు, బ్యాంకు రుణాల వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయాలని గతంలో నిర్ణయించగా.. అప్పటినుంచి ఇప్పటివరకు ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైసీపీ సభ్యులు ప్రశ్నించడం.. సంబంధిత మంత్రి సమాధానాలు ఇవ్వడం చూస్తుంటే మాత్రం.. పలు అనుమానాలకు తావిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# స్త్రీ శక్తికి అంతా సిద్ధం

ఏలూరు, ఆగస్టు 5, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఓ చక్కని స్వేచ్ఛ దక్కబోతోంది. పొద్దున్న బయటకి వస్తే.. బస్సు ఎక్కాలనిపిస్తే.. టికెట్ విషయంలో ఆలోచించాల్సిన పనిలేదు. ఎందుకంటే ఆ రోజు నుంచి ఏపీలో అమలు కానున్నది.. మహిళల ఉచిత బస్సు పథకం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఇది ఒకటి. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు నిజమైన ప్రయాణ స్వాతంత్ర్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. టికెట్ లేదు! ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించాలన్నా టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూరి సన్నాహాలు పూర్తిచేసింది. మొదటి విడతగా 6,700 బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి తరగతులు ఉన్నాయి. అంటే ఒకే రూల్.. ఈ కేటగిరీలో ఉన్న బస్సుల్లో ప్రయాణించండి, టికెట్ అడగరు! ప్రతి రూపాయి ప్రజలకే? ఖర్చు ఏటా రూ. 1,950 కోట్లు ఉచిత ప్రయాణం అంటే ఖర్చు లేనట్టు కాదు. ప్రభుత్వం మాత్రం బడ్జెట్ మీద భారీ భారం వేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఏటా రూ. 1,950 కోట్లు ఖర్చు చేస్తూ.. రాష్ట్రంలోని మహిళల ప్రయాణ భద్రత, ఆర్థిక స్వేచ్ఛ కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇది ఓ పెట్టుబడి లాంటిది.. మహిళల అభివృద్ధిలో పెట్టే పెట్టుబడి! ముగ్గురు మంత్రుల అధ్యయన యాత్ర ముగ్గురు మంత్రులతో కలిసి మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకి వెళ్లారు. అక్కడ ఉచిత బస్సు పథకం ఎలా అమలవుతోంది? ప్రజలకు ఏమవుతుంది? ప్రభుత్వం ఎలా నడుపుతోంది? అన్నీ తెలుసుకున్నారు. ఆ అనుభవాన్ని మిక్స్ చేసి, ఏపీలో మరింత మెరుగ్గా అమలు చేయాలన్న లక్ష్యంతో పథకాన్ని రూపొందించారు. బస్టాండ్లు కూడా కొత్తగా మారనున్నాయి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇస్తున్నామంటే.. బస్టాండ్లు అలాగే వదిలేస్తారా? ఖచ్చితంగా కాదు అంటోంది ప్రభుత్వం. బస్టాప్‌లు, బస్టాండ్లలో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కుర్చీలు, ఫ్యాన్‌లు, పెయింటింగ్స్, మరమ్మతులు.. అన్నీ బస్టాండ్‌లో కనిపించేలా మార్పులు తెస్తున్నారు. ప్రయాణం సులభంగా ఉండాలి, తలుపు వద్దే ఆగిపోయే భయం లేకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆలోచన. ఉచిత ప్రయాణం ఇవ్వడమే కాదు.. భవిష్యత్ దృష్టితో ఎలక్ట్రిక్ బస్సులనుఆర్టీసీలో చేర్చనున్నారు. దీని వల్ల పర్యావరణంపై ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు, నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. దీంతో ఎక్కువ బస్సులు, ఎక్కువ సర్వీసులు ఇవ్వడానికీ అవకాశం ఉంటుంది. మహిళలకు ప్రయాణ సౌలభ్యం, రాష్ట్రానికి గ్రీన్ ఫ్యూచర్. త్రిసభ్య కమిటీ నిర్ణయం.. ఈ పథకం అమలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ అన్ని అంశాలు సమీక్షించి నిర్ణయం తీసుకుంది. ఇక ఆసక్తికర విషయం ఏంటంటే.. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉన్న ఉచిత బస్సు పథకాలను ఆధారంగా తీసుకుని, మరింత సమగ్రంగా ఏపీలో అమలు చేయనున్నారు. అక్కడ కనిపించిన లోపాలను ఇక్కడ రాకుండా చూసే విధంగా ఏర్పాట్లు చేశారు. మహిళలకు ఇది ఓ ప్రయాణం కాదు? మార్పు ప్రారంభం! ఉచిత బస్సు పథకం అంటే కేవలం ప్రయాణానికి ఓ సదుపాయం మాత్రమే కాదు. ఇది మహిళల కోసం అందించబోయే స్వేచ్ఛ, భద్రత, అభివృద్ధికి దారి తీసే మార్గం. ఉద్యోగం కోసం బయటికి వెళ్ళే అమ్మాయికి, డిగ్రీకి కాలేజీకి వెళ్ళే విద్యార్థినికి, మార్కెట్‌కి వెళ్ళే మహిళలకు ప్రతి ఒక్కరికీ ఇది చక్కని అవకాశంగా మారనుంది. ఫైనల్ మెసేజ్.. టికెట్ లేకపోయినా హక్కు ఉంది! ఈ ఆగస్టు 15వ తేదీ నుంచి బస్సు ఎక్కేటప్పుడు మీ చేతిలో టికెట్ లేకపోయినా గుండెల్లో ఓ గర్వం ఉంటుంది. అది హక్కుగా వచ్చిన ప్రయాణ స్వేచ్ఛ గర్వం. ఇక ఏపీలో మహిళలకు బస్సు టికెట్ తీసుకోవాల్సిన రోజులు పోయాయి. ప్రయాణానికి రెడీ అయితే చాలు.. ప్రభుత్వం టికెట్ తానుగా వేస్తోంది!

## నానో యూరియా వాడకంపై చిన్నబీరవల్లిలో రైతులకు క్షేత్ర ప్రదర్శన

బోనకల్లు, ఆగస్టు 05 : బోనకల్లు మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40 శాతం ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుంచి 85 శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని తెలిపారు. నానో యూరియా, నానో డీఏపీ కొన్ని రకాల పురుగుమందులతో కలిపి కూడా పిచికారి చేసుకోవచ్చున్నారు. ఈ విధంగా చేయడం వల్ల రైతులకు ఖర్చు కూడా ఆదా అవుతుందన్నారు.ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ, ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుందన్నారు. వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుందన్నారు. ఉపయోగకరమైన పిలకలను, శాఖలను పెంచి పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుందన్నారు. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుందన్నారు.రైతులు 500 మి.లీ నానో యూరియా బాటిల్‌ను సులభంగా ఉపయోగించవచ్చుని, నిల్వ చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ షేక్ హుస్సేన్ సాహెబ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కుంకీ సక్సెస్

తిరుపతి, ఆగస్టు 5, రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రా మ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు. కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏనుగులు అతి పెద్ద వన్యమృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించకుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం. ఈ విజయవంతమైన ఆపరేషన్‌కు అటవీ శాఖకు అభినందనలు తెలపాల్సిందే. అదే సమయంలో, రైతులకు నిజమైన భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం చూపుతున్న తక్షణ చర్యలకు ప్రజల నుంచే మంచి స్పందన రావాలి. ఆపరేషన్ కుంకీతో సరిహద్దు ప్రాంత రైతులకి భరోసా. ? కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం? పంటల్ని ధ్వంసం చేస్తున్న ఏనుగుల్ని.. కుంకీలు దారి మళ్లించాయి? తొలి ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలంటూ ట్వీట్ చేశారు. ఏనుగుల గుంపుల బారి నుంచి పంటలు, ప్రజల ప్రాణాలను కాపా డే దిశగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్ర భుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని, ఈక్రమంలో కుంకీలతో చేపట్టిన తొలి ప్రయత్నం ఫలించడానికి కృషి చేసిన మావటీలు, అటవీ అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. అడగ్గానే కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య, అటవీమంత్రి ఈశ్వర్ ఖండ్రేకు పవన్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యటనలకే పరిమితమా



విజయవాడ, ఆగస్టు5, వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు. జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## గల్లా రీ ఎంట్రీ...



గుంటూరు, ఆగస్టు 5, డీపీలోకి వస్తా, రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తానంటున్నారు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ . ఆయన హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలాతో కలిసి చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు.. పొలిటికల్ రీ ఎంట్రీపై మీడియా ప్రతినిధుల అడిగిన ప్రశ్నలకు గల్లా జయదేవ్ స్పందించారు. ' దేవుడి అనుగ్రహం, నా అవసరం ఉంటే మళ్లీ రాజకీయాల్లోకి వస్తా.. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను. రాజ్యసభ ఎంపీగా వస్తాను. నేను ప్రజా సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను.. కానీ సరైన సమయం వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నిర్ణయాలు తీసుకుంటాను' అని తేల్చి చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత గల్లా జయదేవ్ తన తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణకుమారితో కలిసి టీడీపీలో చేరారు. గల్లా జయదేవ్ 2014 ఎన్నికల్లో గుంటూరు ఎంపీగా టీడీపీ తరపున పోటీచేసి విజం సాధించారు. గల్లా అరుణకుమారి చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. గల్లా జయదేవ్ పార్లమెంట్ వేదికగా చేసిన ప్రసంగాలకు ప్రశంసలు వచ్చాయి. జయదేవ్ 2019 ఎన్నికల్లో గుంటూరు నుంచి ఎంపీగా పోటీచేసి మరోసారి విజయం సాధించారు. అయితే ఆయన అనూహ్యంగా 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఆయన తన వ్యాపారాల్లో బిజీ అయ్యారు. గల్లా జయదేవ్ స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్ టీడీపీ తరపున గుంటూరు ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు.. ఏకంగా కేంద్రమంత్రి అయ్యారు. జయదేవ్ రాజకీయాల్లో కొనసాగి ఉంటే కచ్చితంగా కేంద్రమంత్రి అయ్యేవారనే టాక్ నడిచింది.జగన్ మందలించాల్సిందిపోయి ఇలా చేస్తే ఎలా.. చంద్రబాబుజయదేవ్ తండ్రి గల్లా రామచంద్రనాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త.. వారు అమర రాజా గ్రూప్‌ను నడిపిస్తున్నారు. జయదేవ్ తల్లి అరుణ కుమారి గతంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు.. మంత్రి పదవులు చేపట్టారు. గల్లా జయదేవ్ సతీమణి పద్మిని ప్రముఖ నటుడు సూపర్‌స్టార్ కృష్ణ కుమార్తె.. సూపర్ స్టార్ మహేశ్ బాబు జయదేవ్‌కు బావమరిది అవుతారు. అంతేకాదు జయదేవ్ కుమారుడు అశోక్ కూడా ఒకటి, రెండు సినిమాలు తీశారు.

## పవన్ .. వన్ గా ఎదుగుతారా

### కాపు సామాజిక వర్గంలో చర్చ



అనంతపురం, ఆగస్టు 5,జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎన్నికలకు ముందు ఉన్న పొలిటికల్ పాపులరిటీ ఇప్పుడు ఉందా? లేదా? అన్న చర్చజరుగుతుంది. విపక్షాలు సయితం పవన్ కల్యాణ్ ను అంత తేలిగ్గా విమర్శించడానికి ముందుకు రావడం లేదు. అందుకు ఒకే ఒక ప్రధానకారణం.. పవన్ కల్యాణ్ వెంట లక్షలాది మంది అభిమానులు ఉండటం ఒక కారణమయితే .. మరొకవైపు ప్రధానమైన, అధికారంలోకి రావడానికి ఎక్కువ స్థానాలు గెలిచి పాలన పగ్గాలు చేపట్టడానికి నెలవైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలే కారణం. పవన్ కల్యాణ్ కు గత ఎన్నికల్లో కేవలం అభిమానులు మాత్రమే కాకుండా కాపు సామాజికవర్గం కూడా వెనక నిలబడింది. తమ నేత అధికారంలోకి వస్తారని భావించి అందరూ ఒక్కటయి పవన్ కు సపోర్టు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది గడిచిన తర్వాత పవన్ కల్యాణ్ కు తాము చొక్కాలు చించుకుని మద్దతిచ్చినా తమ వైపు చూడటం లేదన్న బాధ కాపు సామాజికవర్గంలో వ్యక్తమవుతుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాపు సామాజికవర్గం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందు వల్ల తమకు ప్రత్యేకంగా జరిగిన ఉపయోగం లేదని, తమ ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ పవన్ కల్యాణ్ సరిగా వ్యవహరించడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తమకు న్యాయపరంగా దక్కాల్సిన పథకాలు కూడా అందడం లేదని వారు వాపోతూ కామెంట్స్ పెడుతున్నారు. పథకాలు.. పదవులు... అధికారానికి రావడానికి తామే ప్రధాన కారణమని తెలిసినా పవన్ కల్యాణ్ మాత్రం దానిని పట్టించుకోకుండా కేవలం ఉప ముఖ్యమంత్రి గానే ఉంటూ కూటమి ప్రభుత్వంలో ఒక మంత్రిగానే వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వారిలో ఏర్పడిందంటున్నారు. తమకు అవసరమైన సాయం చేయలేనప్పుడు మనోడు అనుకోవడం కూడా వృధాయేనని బహిరంగంగా కామెంట్స్ చేస్తున్నారు. కనీసం రాజకీయ పదవులు కావచ్చు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కావచ్చు. తమను దూరం పెట్టినా కూడా పవన్ ప్రశ్నించడం లేదని అంటున్నారు. అయితే పవన్ కల్యాణ్ సన్నిహితులు మాత్రం లబ్దిదారుల అర్హత ఉన్నవారందరికీ కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని, ఇందులో ప్రత్యేకించి సిఫార్సు చేయడం ఉండదని అంటున్నారు. మొత్తం మీద ఏడాది తర్వాత పవన్ పాపులారిటీపై కాపు సామాజికరవర్గంలో చర్చ జరుగుతోంది.

## రగులుతున్న రాప్తాడు...

అనంతపురం, ఆగస్టు 5, రాయలసీమలో ఫ్యాక్షన్ తగాదాలు ఇంకా సమసిపోయినట్లు కనిపించడం లేదు. ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు చేస్తున్న కామెంట్స్ ఇందుకు నిదర్శనం. పరిటాల రవి హత్య తర్వాత కొన్నాళ్లు పాటు ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో తిరిగి ఘర్షణ వాతావరణం తలెత్తింది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిల మధ్య మాటల యుద్ధం పీక్స్ కు చేరుకుంది. తాడిపత్రిలోకి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వనని జేసీ, ఎలా అడ్డుకుంటాడో చూస్తానంటూ పెద్దారెడ్డి సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. ఇదే రకమైన వ్యవహారం ఇప్పుడు అదే జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గంలోనూ కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీత మధ్య వార్ మొదలయింది. ఇద్దరు నేతలు తగ్గేదేలేదంటున్నారు. రాప్తాడులో కొంతకాలం జగన్ పర్యటించిన తర్వాత ఇది మరింత తీవ్రంగా మారింది. రాప్తాడు నియోజకవర్గంలో అవినీతిపైన తాను పోరాటం చేస్తానని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అంటుంటే.. గత ప్రభుత్వంలోనే అవినీతి విచ్చలవిడిగా జరిగిందని, త్వరలో తోపుదర్తి ప్రకాశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని సునీతమ్మ అంటున్నారు. దీనిపై ప్రకాశ్ రెడ్డి స్పందించారు. తాను నాలుగైదు నెలలకు జైలుకు వెళ్లనని ఇరవై 0సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. గతంలోనూ పరిటాల రవీంద్ర అరాచకాలపై తాను పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను మానసికంగా సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పారు అయితే దీనికి పరిటాల సునీత ఘాటుగా స్పందించారు. తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇరవై ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలని, అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ సునీతమ్మ హెచ్చరించారు. తాము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరినువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని పరిటాల సునీత సూచించారు. తమ ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. దీంతో రాప్తాడు నియోజకవర్గంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్న టెన్షన్ నెలకొంది.

## ప్రైవేట్ సైన్యం మధ్యలో జగన్

నెల్లూరు, ఆగస్టు 5, జన్మోహన్ రెడ్డి భద్రతపై కీలక నిర్ణయం తీసుకున్నారా? ప్రైవేటు టీం తో సెక్యూరిటీ నియామకం జరిగిందా? ఓ 40 మంది టీం ఇకనుంచి భద్రత కల్పించనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరంగా సరైన భద్రత కల్పించడం లేదు. దీనిపై జగన్మోహన్ రెడ్డి న్యాయ పోరాటం చేస్తున్నారు కూడా. అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆర్మీలో రిటైర్ అయిన వారితో కూడిన బృందాన్ని భద్రత కోసం వినియోగించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ 40 మందిని ఎంపిక చేస్తారని.. ఈనెల 6న కర్నూలు జిల్లా డోన్ టూర్ లో వారు విధుల్లో చేరనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జగన్ భద్రత కోసం వేలాది మంది పోలీసులను వినియోగించుకునే వారన్న విమర్శ ఉంది. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా పోలీసులు భారీగా మోహరించేవారు. అప్పట్లో పోలీస్ సేవలను దుర్వినియోగం చేశారన్న విమర్శలను జగన్మోహన్ రెడ్డి మూటగట్టుకున్నారు. అయితే ఏపీలో అధికారం కోల్పోయేసరికి జగన్మోహన్ రెడ్డికి భద్రత తగ్గించింది ఏపీ ప్రభుత్వం. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో.. ఓ సామాన్య ఎమ్మెల్యే గానే ఆయనకు రక్షణ ఉంది. అయితే ఓ మాజీ ముఖ్యమంత్రిగా, ఒక పార్టీ అధినేతగా సరైన భద్రత కల్పిస్తూ వస్తున్నారు. అయితే ఈ భద్రత తనకు ఎంత మాత్రం చాలడం లేదని.. పైగా జిల్లాల పర్యటనలో అపశృతుల చోటు చేసుకున్న దృష్ట్యా భద్రత పెంచాలని జగన్మోహన్ రెడ్డి కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అయితే నిబంధనల మేరకు తాము భద్రత కల్పిస్తున్నామని.. జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.ఇటీవల జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన సమయంలో అపశృతులు దొర్లుతున్నాయి. పార్టీ శ్రేణులు కాన్వాయ్ పై దూసుకు వస్తున్నారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకే ఆర్మీలో రిటైర్మెంట్ తీసుకున్న మెడికల్లాంటి ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఓ 40 మందితో కూడిన బృందాన్ని జగన్మోహన్ రెడ్డి భద్రతకు నియమించారు. జగన్ జిల్లాల పర్యటన చేసిన సమయంలో రోప్ వేతోపాటు ఇతరత్రా భద్రత కల్పించనుంది ఈ బృందం. ఈనెల 6న డోన్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు వివాహం జరగనుంది.

## సామర్లకోట ట్రిపుల్ మర్డర్ కేసుని ఛేదించిన పోలీసులు

సామర్లకోటసామర్లకోటలో జరిగిన తల్లి, ఇద్దరు కూతుర్ల హత్య కేసును పోలీసులు ఛేదించారు. వాళ్లను చంపింది సురేష్ అనే వ్యక్తి అని నిర్ధారించారు. నిందితుడు సురేష్ని పాలకొల్లులో అదుపులోకి తీసుకున్నారు. సురేష్తో మృతురాలి మాధవికి వివాహేతర సంబంధం ఉందని వెల్లడించారు. ఈ మధ్య.. మాధురి, సురేష్ మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సురేష్ కోపంతో మాధురి, పుష్ప, జెస్సీలని సురేష్ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

## సకల కోటి జీవరాశికి మూలం మార్తాండ(సూర్యుడు)

బ్రహ్మంగారిమఠం ,సకల కోటి జీవరాశికి మూలం సూర్య దేవుడని రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు.సోమవారం ఆయన వల్లూరు మండలం లోని పుష్పగిరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచ నదీ క్షేత్రం పుష్పగిరిలోని సూర్య భగవానుని విగ్రహం హైదరాబాద్ మెగా సిటీలోని బి.యం బిర్లా సైన్స్ మ్యూజియంలో ఉందని ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ బొమ్మి శెట్టి మోహన్ తనకు చెప్పారని రమేష్ తెలిపారు. ఆ విగ్రహం సూర్య దేవుని విగ్రహమని,14వ శతాబ్దం నాటిదని పురావస్తు శాఖ వారు స్పష్టంగా రాశారని చెప్పారు. విశ్వానికి వెలుగునిచ్చేవారు సూర్యుడు. తన బంగారు రథంలో ఏడు గుర్రాలతో ఆకాశంలో ప్రయాణిస్తాడని తెలిపారు. ఇది ఒక నక్షత్రం.హైడ్రోజన్, హీలియం వాయువులమిళితమన్నారు. పూషణ,ప్రభాకర,కతి రవన్,వివస్వత్ అనునామాలు సూర్యదేవునికి ఉన్నాయని తెలిపారు.కశ్యపుడు,అదితి వీరి తల్లిదండ్రులనన్నారు.




# అతను లేకపోవడం వల్లే ఓవల్ టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ ఓడిపోయింది : మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అందుబాటులో లేకపోవడం వల్లే భారత్‌తో ఓవల్ టెస్టులో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయిందని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అభిప్రాయపడ్డాడు. ఆఖరి టెస్టు చివరి రోజున ఇంగ్లండ్ జట్టు తొందరపాటును ప్రదర్శించిందని పేర్కొన్నాడు. మ్యాచ్‌ను గెలిచేందుకు కేవలం 35 పరుగులు మాత్రమే అవసరమని.. చేతిలో ఇంకా నాలుగు వికెట్లు మిగిలే ఉన్నాయని మాజీ కెప్టెన్ తెలిపాడు. భారత్ అద్భుతంగా రాణించి






ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2-2 తేడాతో సమం చేసిందని చెప్పాడు. బెన్ స్టోక్స్ జట్టులో ఉండి ఉంటే.. ఇంగ్లండ్ ఈ టెస్టులో గెలిచి ఉండేదని.. ఆల్‌రౌండర్ జట్టులో కీలకపాత్ర పోషిస్తున్నాడని చెప్పాడు. జట్టును మానసికంగా బలంగా ఉండేలా చూస్తాడని చెప్పాడు.ఐదోరోజు ఉదయం తొందరపాటును ప్రదర్శించిందని.. జట్టు గెలిచేందుకు మంచి భాగస్వామ్యాలను అవసరమని.. దూకుడుగా ఆడే విధానంలో తొందరపాటును ప్రదర్శిస్తారని పేర్కొన్నాడు. హ్యారీ బ్రూక్ అవుట్ కావడంతోనే ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కుప్పకూలడం మొదలైందని తెలిపాడు. రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ భుజం గాయం కారణంగా చివరి టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఫాస్ట్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, బ్రైడాన్ కార్స్‌కు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే.ఈ ఏడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా జరిగే యాషెస్ సిరీస్‌కు భారత్‌తో జరిగే ఉత్కంఠభరితమైన సిరీస్ ఇంగ్లండ్‌కు మంచి సన్నాహకమని వాన్ తెలిపాడు. ఇంగ్లండ్ ఐదు గొప్ప మ్యాచులను ఆడిందని చెప్పాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లండ్‌కు కేవలం పదిమంది ఆటగాళ్లు మాత్రమే ఉన్నారని.. ఓ బౌలర్ ముందుగానే మ్యాచ్‌కు దూరమయ్యాడని, బెన్ స్టోక్స్ కూడా అందుబాటులో లేకుండా పోయాడని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ఆటగాళ్లు అందరూ సంసిద్ధంగా ఉన్నారని తాను భావిస్తున్నానని.. ఆసిస్ పర్యటనకు ముందు బౌలింగ్ లైనప్‌ను సరిదిద్దుకోవాలని.. బెన్ స్టోక్స్ ఫిట్‌గా ఉండాలని.. అతను ఉంటే ఇంగ్లండ్ ఓ జట్టునైనా ఓడించగలదని.. లేకపోతే ఎవరైనా జట్టును ఓడించవచ్చని మాజీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు.

# ఇంగ్లండ్‌తో సిరీస్ డ్రా.. పాయింట్ల పట్టికలో మూడోస్థానానికి టీమిండియా..!

యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టును ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2-2తో సమం చేసింది. 2025-27 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (చిఅ) కొత్త సైకిల్ టీమిండియాకు ఇదే తొలిసిరీస్. రెడ్ బాల్ ఫార్మాట్‌లో భారత జట్టుకు గిల్ నాయకత్వంలో మొదటిసారి టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించింది. ఈ సిరీస్‌ను గెలుచుకోలేకపోయినా.. చివరిదైన ఓవల్ టెస్టులో ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో విజేతగా నిలిచింది. ఈ విజయం చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా మూడోస్థానానికి చేరుకున్నది. ఓవల్ టెస్ట్‌కు ముందు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉండగా.. ఇప్పుడా స్థానంలో ఇంగ్లండ్ ఉన్నది. భారత్ ఐదు మ్యాచుల్లో రెండు విజయాలు, రెండు ఓటములు, ఒక డ్రాతో 28 పాయింట్లతో పాటు 46.67శాతం పర్సంటేజ్ ఉన్నది. ఇక ఆస్ట్రేలియా జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. ఆస్ట్రేలియా మూడు మ్యాచుల్లో మూడు విజయాలను నమోదు చేసింది. శ్రీలంక జట్టు రెండోస్థానంలో ఉన్నది. రెండు మ్యాచులు ఆడగా.. అందులో ఒకటి గెలువగా.. మరొకటి డ్రాగా ముగిసింది. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచుల్లో రెండింట్లో గెలిచి.. రెండింట్లో ఓడిపోగా.. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నది.ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరిగిన చివరి టెస్టులో భారత జట్టు ఆరు పరుగుల తేడాతో గెలిచింది. ఆతిథ్య జట్టుకు భారత్ 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 367 పరుగులకే కుప్పకూలింది. ఐదోరోజు ఇంగ్లండ్ గెలిచేందుకు 35 పరుగులు, భారత జట్టుకు నాలుగు వికెట్లు




అవసరం. సిరాజ్ మూడు వికెట్లు తీయగా.. ప్రసిద్ధ్ కృష్ణ ఒక వికెట్ పడగొట్టాడు. రెండో ఇన్నింగ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు తీయగా.. ప్రసిద్ధ్ కృష్ణకు నాలుగు వికెట్లు దక్కాయి. ఆకాశ్ దీప్ ఒక వికెట్ పడగొట్టాడు. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-2తో డ్రాగా ముగిసింది. శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు చేసిన అద్భుత ప్రదర్శన చేసింది. వాస్తవానికి ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ ఫేవరెట్‌గా పలువురు మాజీలు పేర్కొన్నారు. విమర్శకులందరి నోళ్లను టీమిండియా తన ఆటతీరుతో మూయించింది భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేసింది. ఆ తర్వాత ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇంగ్లిష్ జట్టుకు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 396 పరుగుల చేసి.. ఆతిథ్య జట్టుకు 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ 367 పరుగుల వద్ద ముగిసింది. జో రూట్ (105), హ్యారీ బ్రూక్ (111) పరుగులు చేసినా ఇంగ్లండ్‌ను ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయారు.

# అతను టీమిండియా మెక్‌గ్రాత్: మాజీ క్రికెటర్

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకటపతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది.ఈ విజయంపై మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వెంకటపతి రాజు.. సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడిన ఏకైక పేసర్ అతనే. ఇది చాలా గొప్ప విషయం. సునీల్ గవాస్కర్ కూడా అతన్ని కొనియాడారు. సిరాజ్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చారు. ఇది సిరాజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. కీలక సమయాల్లో అతను పట్టుదలతో బౌలింగ్ చేశాడు. ఇది అంత సులువు కాదు. ఎంత పెద్ద సవాల్ ఎదురైతే.. సిరాజ్ అంత బాగా రాణిస్తాడు.జైస్వాల్.. పరిణితి చెందాలి..హ్యారీ బ్రూక్ క్యాచ్ చేజార్చిన తర్వాత.. సిరాజ్ పుంజుకున్న తీరు అద్భుతం. అతను చేసిన పోరాటం ప్రశంసనీయం. నిలకడగా బౌలింగ్ చేయడం అంత సులువు కాదు. మిగతా బౌలర్లంతా మధ్య మధ్యలో బౌలింగ్ చేశారు, కానీ సిరాజ్ ఆఖరి వరకు నిలకడగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ కండిషన్స్‌లో ఆడటం బిగ్ ఛాలెంజ్. భారత్ ఇంత బాగా ఆడుతుందని ఎవరూ ఊహించలేదు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం.యశస్వి జైస్వాల్ కూడా బాగా ఆడాడు. కానీ ఇంకా కొంచెం పరిణితి చెందాలి. భవిష్యత్తులో అతను చాలా పరుగులు చేస్తాడని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో వెనుకంజలో నిలిచినా.. టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఈ గెలుపుతో టీమిండియాపై అంచనాలు పెరిగాయి.'అని వెంకటపతి రాజు చెప్పుకొచ్చారు.




# గంభీర్ ఎమోషన్స్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆ సంబురం చూడాల్సిందే..





ఓవల్ : ఇంగ్లండ్‌తో జరిగిన ఓవల్ టెస్టులో టీమిండియా ఉత్కంఠ రీతిలో ఆరు పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. స్టన్నింగ్ విక్టరీ కొట్టిన టీమిండియా.. ఆ సిరీస్‌ను డ్రా చేసుకున్నది. అయితే ఓవల్ టెస్టు చివరి రోజు .. రసవత్తరంగా సాగింది. హైదరాబాద్ స్టార్ బౌలర్ సిరాజ్ సెన్సేషన్ క్రియేట్ చేసి ఇండియాకు విక్టరీని అందించాడు. త్రీవ టెన్షన్ పుట్టించిన ఆ మ్యాచ్‌ను.. భారత కోచ్ గౌతం గంభీర్ ఇతర టీమిండియా సభ్యులు.. డ్రెస్సింగ్ రూమ్ నుంచి వీక్షించారు. చివరలో వికెట్లు పడుతున్న సమయంలో.. కోచ్‌లు ఫుల్ టెన్షన్ ఫీలయ్యారు. గంభీర్‌తో పాటు బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కల్ కూడా ఈ సందర్భంలో ఉద్విగ్న క్షణాలను ఎదుర్కొన్నారు. గస్ అట్కిన్సన్ వికెట్‌ను తీసిన తర్వాత.. డ్రెస్సింగ్ రూమ్‌లో సంబరాలు ఆకాశాన్నంటాయి.సాధారణంగా గంభీర్ పెద్దగా నవ్వడు. ఆయన స్మైల్ ఇచ్చే సందర్భాలు తక్కువ. కానీ ఓవల్ టెస్టు మ్యాచ్ గెలిచిన క్షణంలో .. అతను సెలబ్రేట్ చేసుకున్న తీరు ఉద్విగ్నభరితం. అతని కండ్లల్లో కన్నీళ్లు ఆగలేదు. ఇక ఆనందం పట్టలేక గంభీర్ గంతులేశాడు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కల్ మీదకు జంప్ చేసి హత్తుకున్నాడు. గట్టిగా అరుస్తూ ఆ విక్టరీని ఆస్వాదించాడు. కండ్లు ఆనందభాష్పాలతో నిండిపోయాయి. అయితే డ్రెస్సింగ్ రూమ్ ఎమోషన్స్‌కు చెందిన వీడియోను బీసీసీఐ షేర్ చేసింది.


# ఆ ప్లాన్ ఫెయిలైంది.. అందుకే సిరాజ్‌కి కోపం వచ్చింది: గిల్




ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తో ఉత్కంఠభరితంగా సాగిన ఐదో టెస్ట్‌లో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో విజయంతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ని భారత్ 2-2 తేడాతో సమం చేసింది. అయితే ఐదో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ విజయానికి ఒక వికెట్ అవసరం ఉండగా.. ఇంగ్లండ్ బ్యాటర్ అట్కిన్సన్ కాసేపు టెన్షన్ పెట్టాడు. ఒక ఎండ్‌లో గాయంతో ఉన్న క్రిస్ వోక్స్ ఉండగా.. తానే స్ట్రైకింగ్ చేస్తూ.. ఇంగ్లండ్‌కి విజయాన్ని అందించేందుకు కృషి చేశాడు. కానీ, మొత్తానికి అతను సిరాజ్ బౌలింగ్‌లో ఔట్ కావడంతో భారత ఆటగాళ్లు ఊపిరి పీల్చుకున్నారు.అయితే చివరి వికెట్ తీసేందుకు భారత పేసర్ సిరాజ్ అన్ని విధాలుగా ప్రయత్నించాడు. ఒక సందర్భంలో భారత్‌కు వచ్చిన రనౌట్ అవకాశాన్ని కీపర్ ధృవ్ జురేల్ చేజార్చుకున్నాడు. అప్పుడు సిరాజ్ కాస్త కోపానికి గురయ్యాడు. అసలేం జరిగిందో కెప్టెన్ గిల్ మీడియాకు వివరించాడు. "వైడ్ యార్కర్ వేయాలని ముందే ప్లాన్ చేశాం. వోక్స్‌కి స్ట్రైక్ ఇవ్వకుండా అట్కిన్సన్ బ్యాటింగ్ చేస్తాడని తెలుసు. చివరి బంతికి సింగిల్ రాకుంటే వోక్స్ స్ట్రైక్‌కి వస్తాడు. కాబట్టి రన్ రాకుండా ఔట్ చేసేందుకు ముందే గ్లోవ్స్ తీసి ఉంచమని సిరాజ్, జురేల్‌తో చెప్పమన్నాడు. కానీ, నేను చెప్పేలోపే సిరాజ్ బౌలింగ్ వేయడం ప్రారంభించాడు. దాంతో రనౌట్ మిస్ అయింది. అందుకే అతనికి కోపం వచ్చింది. జురేల్‌కి ఎందుకు చెప్పలేదని సిరాజ్ ప్రశ్నించగా.. అక్కడ జరిగింది చెప్పాను. మాకు సిరాజ్‌పై పూర్తి నమ్మకం ఉంది. ఒక క్యాచ్ వదిలేసినంత మాత్రాన అతనిపై గౌరవం పోలేదు. అతను ఈ మ్యాచ్‌లో చేసిన కృషి అద్భుతం" అని గిల్ అన్నాడు.

# ఓవల్ టెస్ట్ విజయంతో.. అక్కడ మూడో స్థానానికి భారత్

ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌ని భారత్ డ్రాగా ముగించింది. ఈ సిరీస్‌లో 1, 3 మ్యాచ్‌లలో ఇంగ్లండ్ విజయం సాధించగా.. 2, 5 మ్యాచ్‌లలో భారత్ విజయం సాధించింది. నాలుగో టెస్ట్ డ్రా కావడంతో.. ఈ సిరీస్ కూడా 2-2 తేడాతో డ్రాగా ముగిసింది. అయితే ఓవల్‌లో జరిగిన ఆఖరి టెస్ట్ చివరి వరకూ ఉత్కంఠభరితంగా సాగింది. సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో చివరికి మ్యాచ్‌లో భారత్ సంచలన విజయం సాధించింది.అయితే ఈ విజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27లో భారత్ (ఎవజీఎ ఎనిటతిజీ) తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ఓవల్ మ్యాచ్‌కి ముందు ఈ పాయింట్స్ టేబుల్‌లో ఇంగ్లండ్ మూడో స్థానంలో భారత్ నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే ఓవల్ మ్యాచ్ విజయంతో టీం ఇండియా.. ఇంగ్లండ్‌ను వెనక్కినెట్టి మూడో స్థానం దక్కించుకుంది. వరల్డ్ టెస్ట్




ఛాంపియన్‌షిప్ 2025-27 పాయింట్స్ టేబుల్‌లో 100 పాయింట్లతో మొదటి స్థానంలో ఆస్ట్రేలియా ఉంది. ఆ తర్వాతి మూడు స్థానాల్లో 66.67 పాయింట్లతో శ్రీలంక, 46.67 పాయింట్లో భారత్, 43.33 పాయింట్లతో ఇంగ్లండ్ ఉన్నాయి. 16.67 విజయ శాతంతో బంగ్లాదేశ్ ఐదో స్థానంలో ఉంది. వెస్టిండీస్ ఈ సైకిల్‌లో ఆడిన మూడు మ్యాచుల్లో ఓటమిపాలై ఆరోస్థానంలో ఉంది. న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా ఇంకా ఖాతా తెరవలేదు. డబ్ల్యూటిసిలో భారత్ తదుపరి టెస్ట్ సిరీస్ వెస్టిండీస్‌తో ఆడనుంది. భారత్‌లో జరిగే ఈ సిరీస్ అక్టోబర్ 2 నుంచి ప్రారంభంకానుంది. తొలి టెస్ట్ మ్యాచ్ అహ్మదాబాద్‌లో, రెండో టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ఢిల్లీలో జరగనున్నాయి

# మీరు ఎప్పుడూ కంప్యూటర్ ను చూస్తుంటారా? అయితే కంటి పట్ల ఈ జాగ్రత్తలు చాలా అవసరం



కంప్యూటర్లు ఈ రోజు మనం జీవిస్తున్న విధానాన్ని మార్చాయి, వాటిపై ఆధారపడటాన్ని ఒక క్షణం కూడా వదలకుండా ఉండటం అసాధ్యం. తత్ఫలితంగా, మనం అనివార్యంగా కంప్యూటర్ సిస్టమ్‌ను ఏదో ఒక విధంగా భానిసలం అవుతున్నాము. మిలియన్ల మంది ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉపాధి పొందారు మరియు జీవన ప్రమాణం గతంలో కంటే ఎక్కువగా పెరిగింది. అందువల్ల, పని కోసం కంప్యూటర్లను ఉపయోగించడం మరియు కంప్యూటర్ స్క్రీన్‌ను ఎక్కువ కాలం చూడటం అత్యవసరం. కంప్యూటర్ వినియోగదారులు రోజుకు కనీసం ఎనిమిది నుండి తొమ్మిది గంటలు స్క్రీన్‌ను చూడాలి. వారి మిగిలిన సమయాన్ని సోషల్ మీడియా, ఆటలు మరియు వారి మొబైల్‌లలో వ్యక్తిగత సమాచారం కోసం సమయం వెచ్చిస్తారు. కంప్యూటర్ స్క్రీన్ పుస్తకం లాంటిది కాదు, ఎందుకంటే ఇది కాంతి-ఉద్గార పరికరం. పుస్తకం కాంతిని ప్రతిబింబించడం ద్వారా సమాచారాన్ని అందిస్తుంది. ఇది కళ్ళలో ఒత్తిడి మరియు అలసటకు కారణం. ప్రకృతి ప్రసాధించిన వరం మన కళ్ళు. చాలా సున్నితమైన ఈ కళ్ళకు ప్రతిబింబించే కాంతి మీద ఆధారపడుతుంది. అయినప్పటికీ, నేటి చాలా పరికరాలు కాంతి వనరు, ఇది కళ్ళను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభావం యొక్క ఫలితం కంప్యూటర్ దృష్టి సిండ్రోమ్ లేదా కంప్యూటర్ దృష్టి నష్టం. నేడు, ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఆరు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తోంది. కంప్యూటర్ స్క్రీన్ చూడకుండా ఉద్యోగ నిర్వహణ సాధ్యం కాదు. ఈ పరిస్థితిలో కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి మరియు మునుముందు వచ్చే సమస్యల నుండి రక్షణ అవసరం. నేటి వ్యాసం దీనిపై చాలా విలువైన సమాచారాన్ని అందిస్తుంది, మరియు దానిని అనుసరించడం ద్వారా మీరు కంటి భంగిమలను నివారించవచ్చు మరియు ప్రకృతి యొక్క ఈ విలువైన బహుమతిపై మీ కళ్ళను ఉంచవచ్చు. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ అంటే ఏమిటి? పేరుకు తగ్గట్లుగా ప్రకాశించే ఏదైనా స్క్రీన్‌ను స్థిరంగా చూడటం ద్వారా ఎదురయ్యే మొత్తం ఇబ్బందుల ద్వారా ఈ పేరును సంగ్రహించవచ్చు. సాధారణంగా నేత్ర వైద్య నిపుణులు ఈ పరిస్థితిని డిజిటల్ కంటి జాతిగా గుర్తిస్తారు. కంప్యూటర్ స్క్రీన్‌ను క్రమం తప్పకుండా చూసే 50% -90% మందికి ఈ సమస్య ఉందని పరిశోధకులు కనుగొన్నారు. ఈ సమస్యను పెద్దలు మాత్రమే కాకుండా, కంప్యూటర్ స్క్రీన్లు మరియు ఎక్కువ కాలం టీవీ చూసే పిల్లలు కూడా కవర్ చేయవచ్చు. ముఖ్యంగా కాంతి పరిమాణం ఎక్కువగా ఉంటే మరియు టీవీ కంప్యూటర్ స్క్రీన్‌ల వీక్షణ దూరం చాలా తక్కువగా ఉంటే, ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉంటుంది. కంప్యూటర్ స్క్రీన్ దృష్టిని ఎలా ప్రభావితం చేస్తుంది? కంప్యూటర్ స్క్రీన్ దృష్టిని ఎలా ప్రభావితం చేస్తుంది? కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ ఉన్నవారు తమ అరచేతుల్లో ఒక చిన్న సూదితో గుచ్చినట్లుగా అనిపించవచ్చు మరియు లోపలి షాక్‌ని అనుభవిస్తారు. అరచేతిపై సూచించాల్సిన నరాలు దీనికి కారణం. అదేవిధంగా, ఒకే రకమైన పనిని ఓవర్‌లోడ్ చేయడం వల్ల పునరావృతమయ్యే గాయాల సమస్యలకు కూడా ఇది కారణం. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్‌కు కూడా ఇలాంటి కారణం ఉంది. అంటే కళ్ళ నుండి అందుకున్న సమాచారం నిరంతరాయంగా మరియు ఎక్కువసేపు ఉపయోగించబడుతుంది, దీనివల్ల ఈ నరాలు విశ్రాంతి పొందుతాయి. కంప్యూటర్ స్క్రీన్‌ను నిరంతరం చూసేటప్పుడు, కళ్ళు ఈ భాగంపై దృష్టి పెట్టాలి మరియు ఎక్కువ సమయం ఈ భాగంపై దృష్టి పెడుతుంది. స్క్రీన్ మధ్యలో రాయడం లేదా ఇతర పనుల కోసం దృష్టిని కూడా మార్చండి. అలాగే, తెరపై నిరంతరం మారుతున్న దృశ్యాలకు అనుగుణంగా కంటి చూపు మారాలి. ఈ సాధారణ ఫంక్షన్ వాస్తవానికి చాలా క్లిష్టంగా ఉంటుంది, కంటి కండరాల యొక్క అధిక పనితీరు, మన శరీరంలోని కండరాలు ఏవైనా వాటి సామర్థ్యానికి మించి పనిచేస్తున్నప్పుడు నొప్పిని అనుభవించడం సాధారణం. కళ్ళ కండరాలకు కూడా ఇది వర్తిస్తుంది. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్‌కు కారణమేమిటి? ఇవి చాలా సాధారణ కారణాలు× యాంటీ గ్లేర్ లేదా రిఫ్లెక్టివ్ గ్లాసెస్ స్థిరంగా ధరించడం లేదు× వయసు పెరిగే కొద్దీ సహజంగా కళ్ళను ప్రభావితం చేసే పనిచేయకపోవడం. సరిదిద్దని ఓక్యులర్ (విజన్) ఎటియాలజీలు× తగినంత లైటింగ్ వ్యవస్థ మరియు ప్రకాశం

× మీ కంప్యూటర్ పరికరాల తెరల నుండి వెలువడే కాంతి ప్రకాశం
× కూర్చొనే భంగిమ సరిగా లేకుండా ఉండటం

కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ యొక్క లక్షణాలు

× అస్పష్టమైన దృష్టి లేదా రెండు కళ్ళు మసకబారడం
× కళ్ళ అలసట
× కళ్ళ ముందు ఫ్లోటర్స్
× ఎర్రబడిన కళ్ళు
× పొడి కళ్ళు
× తలనొప్పి
× వెనుక లేదా మెడలో నొప్పి

కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ డిటెక్షన్

నేత్ర వైద్యుడు రోగి కళ్ళను పరిశీలిస్తాడు మరియు చాలా సాధారణ పరిస్థితులను నమోదు చేస్తాడు. ఈ సమస్య ప్రాథమిక పరీక్షలో రోగి కంప్యూటర్ స్క్రీన్ నుండి రోగి ఎంత దూరం కూర్చున్నాడు మరియు స్క్రీన్ ఎలా చూస్తాడు వంటి వివరణాత్మక సమాచారాన్ని పొందుతాడు. రోగి ఎంతసేపు స్క్రీన్‌ను చూస్తాడు మరియు ఇతర లక్షణాలు ఏమిటో నేత్ర వైద్యులు సమాచారం పొందవచ్చు. ఒక వేళ మీకు కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ ఉందని మీకు ఖచ్చితంగా తెలిస్తే, మీ దినచర్యను మార్చమని మీ డాక్టర్ మీకు సలహా ఇవ్వవచ్చు. కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ చికిత్సకంప్యూటర్ విజన్ సిండ్రోమ్ ఉనికిని నిర్ధారించిన తర్వాత మీరు మీ నేత్ర వైద్యుడిని క్రమం తప్పకుండా సంప్రదించాలి మరియు నిపుణుల సలహాను పాటించాలి. ఇది ఇప్పటికే ఉన్న దృష్టి క్షీణించకుండా చేస్తుంది. ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా ఉండే అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్సులు ధరించాలని నేత్ర వైద్య నిపుణులకు సూచించారు. కొంతమందికి, కంప్యూటర్ స్క్రీన్ చూడటానికి వైద్యులు ప్రత్యేక అద్దాలు ధరించమని సిఫారసు చేయవచ్చు. లేదా ఇప్పటికే ఉన్న అద్దాలను యాంటీ గ్లేర్ వంటి ప్రత్యేక లక్షణాలతో భర్తీ చేయడం మంచిది, ఇవి అధిక కిరణాలను ప్రతిబింబిస్తాయి, లేతరంగు లేదా గాజు రంగును కొద్దిగా మార్చగలవు. తీసుకోవలసిన కీలక చర్యలుకానీ ఈ సమస్యకు చికిత్స చేయడానికి అద్దాలు మాత్రమే మార్చడం సరిపోదు. బదులుగా, ఇంకా కొన్ని చర్యలు తీసుకోవలసి ఉంది. వీటిలో ముఖ్యమైనవి:× మీ కంప్యూటర్ స్క్రీన్ ముందు లైట్లను మార్చి, కాంతిని నేరుగా కంటికి ప్రతిబింబించేలా చేయండి లేదా కంప్యూటర్ స్థానాన్ని సర్దుబాటు చేయండి, తద్వారా కాంతి మీ కళ్ళకు ప్రత్యక్షంగా ప్రతిబింబించదు. × విండో వెనుక కూర్చుంటే, ఇప్పుడు ఎదురుగా కూర్చుని కిటికీ నుండి వచ్చే కాంతిని కంటి లేదా తెరపై నేరుగా మార్చండి. కప్పు లైట్ల ప్రభావాన్ని పెంచే లేదా తగ్గించగల మసకబారిన స్విచ్‌లతో సహా.

× మీ కంప్యూటర్ స్క్రీన్ తక్కువగా ఉందని నిర్ధారించుకోండి. మీ కళ్ళు స్థాయిగా ఉంటే స్క్రీన్ పై అంచు మంచిదని దీని అర్థం. స్క్రీన్ కంటి నుండి సుమారు 20-28 అంగుళాలు ఉండాలి.

# సుఖంగా నిద్రపోవాలంటే ఈ పోషకాంశాలు తప్పనిసరిగా తీసుకోవాలి



నిద్రను అదృష్టంగా పరిగణించవచ్చు. మనస్సు మరియు ఆనందించే నిద్ర దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. ఇది చూసిన మన పెద్దలు, 'కంగారుపడనివాడు శాంతితో నిద్రపోతాడు' అనే సామెత వాడారు. కానీ నిద్ర అనేది ఆందోళనకు కారణం కాకూడదు, కానీ శరీరంలో కొన్ని విటమిన్లు లేకపోవడం. కాబట్టి, మీరు నిద్రలేమితో బాధపడుతుంటే, మీ ఆరోగ్యాన్ని చెక్ చేయడం మరియు పోషక లోపం ఏదైనా ఉందో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆలస్యంగా నిద్ర వస్తుంది: మీరు ఈ కథనాన్ని రాత్రి రెండు గంటలకు చదువుతుంటే, ఈ సమయంలో మీరు మాత్రమే మేల్కొని ఉన్నారని తెలుసుకోండి. చాలా మంది నిద్రలేమి లేదా నిద్ర లేకపోవడం లేదా నిద్రలో లేచి నడవడం వంటి సమస్యతో బాధపడుతున్నారు. కానీ నిద్ర లేమి అనారోగ్యం యొక్క లక్షణం, ఇది కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని మరియు ముఖ్యంగా మానసిక ఒత్తిడిని పెంచుతుంది. స్లీప్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక నివేదిక ప్రకారం, రాత్రికి ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం మీ మరణ అవకాశాలను రెట్టింపు చేస్తుంది మరియు ఆరు గంటల కన్నా తక్కువ నిద్రపోయేవారి ద్వారా మరణించే అవకాశాలను పెంచుతుంది. నిద్రలేమికి కొన్ని పరోక్ష కారణాలునిద్రలేమికి కొన్ని పరోక్ష కారణాలు ఉన్నాయి. వీటిలో పనిపై ఒత్తిడి, అర్థరాత్రి పని చేయలేకపోవడం మరియు నిద్రపోయేటప్పుడు స్మార్ట్‌ఫోన్‌కు బానిస. డాక్టర్ కూపర్ విటమిన్ సొల్యూషన్ పుస్తకానికి సహ రచయిత మరియు ఇంటర్న్. ఏరియల్ లెవిటన్ ప్రకారం, సాధారణంగా నిద్రలేమి విటమిన్ లోపానికి కారణమవుతుందనే వాస్తవాన్ని చాలా మంది విస్మరిస్తారు. మన ఆరోగ్యానికి అనేక రకాల పోషకాలు అవసరం, మరియు ఇవన్నీ సంపూర్ణ మరియు సౌకర్యవంతమైన నిద్రను పొందడం సాధ్యమే. మీకు నిద్రించడానికి ఇబ్బంది ఉంటే, నేటి వ్యాసంలో చెప్పిన సమాచారం సహజంగా ఈ సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. రండి, చూద్దాం: రోగనిరోధక వ్యవస్థలో విటమిన్ సి పాత్ర చాలా ఉత్తమమైనది. నిద్ర అవసరం అని ఇంతకు ముందే మీకు తెలుసా? 2014 లో ఖబూా రాఔఇ పత్రికలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వారి రక్తంలో విటమిన్ సి తక్కువ స్థాయిలో ఉన్నవారు నిద్రించడానికి ఇబ్బంది పడుతున్నారు మరియు రాత్రి సమయంలో చాలా సార్లు మేల్కొంటారు. కాబట్టి నిద్రలేమి ఉన్నవారికి వారి ఆహారంలో తగినంత విటమిన్ సి ఉండాలి. ఐరన్ఐరన్ప్రతి కణానికి రక్తంలో ఆక్సిజన్ పంపిణీ కావాలంటే, రక్తంలో తగినంత ఇనుము ఉండాలి. ఇనుము లేని ఎర్ర రక్త కణాలు కూడా కూలిపోతాయి, తద్వారా వాటి పనితీరును ప్రభావితం చేస్తుంది. దీన్ని రక్తహీనత అంటారు. రక్తహీనత ఉన్నవారు త్వరగా అలసిపోతారు మరియు దృఢత్వం ఉండదు. కొంతమందికి రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ ఉండవచ్చు. సమస్య కాలులో ఒక చిన్న సూది కుట్లు మరియు ఈ అనుభవమంచానికి వెళ్ళదు. అందువల్ల, ఇనుము అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. 'పాపాయి ది సెయిలర్ మ్యాన్' అనే కార్టూన్ చూసిన వారికి, ఆకుకూరలు తిన్న వెంటనే పాపాయి పాలక్ బలంగా ఎదగడం చూడటం ఫన్నీగా ఉంటుంది. కానీ వాస్తవానికి పాలక్ ఆకుకూరల్లో ఐరన్ కంటెంట్ రక్తం పని చేయడానికి సహాయపడుతుంది. డాక్టర్ లెవిటన్ తోటి మరియు ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్. రోమి బ్లాక్ ప్రకారం, ఇనుము లోపం సాధారణం. ఈ లోపం ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మీకు ఐరన్ కంటెంట్ ఉంటే, మీరు పాలక్, కాయధాన్యాలు, కాలేయం, చిక్కుళ్ళు, ఎర్ర మాంసం, గుమ్మడికాయ గింజలు, క్వినోవా, టర్కీ చికెన్ వంటి పాల ఉత్పత్తులను తినవచ్చు. మీకు ఇనుము లోపం ఉంటే, ఇనుము కలిగిన అదనపు మందులు తీసుకోవాలని మీ డాక్టర్ మీకు సలహా ఇవ్వవచ్చు. మెగ్నీషియంమెగ్నీషియంమెలటోనిన్ ఉత్పత్తి చేయడానికి మెగ్నీషియం అవసరం, ఇది మాకు నిద్రించడానికి సహాయపడుతుంది. ఇది కండరాల తిమ్మిరి నుండి ఉపశమనం పొందటానికి సహాయపడుతుంది

# డైలీ డిటాక్స్: గోరువెచ్చని నిమ్మరసంలో పసుపు పొడి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు!




మీరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తున్నారా? మీరు ఉదయం లేచిన వెంటనే టీకి బదులుగా కాఫీ మరియు ఇతర ఆరోగ్యకరమైన పానీయాలు తాగుతున్నారా? మీకు ఉదయం నిమ్మరసం త్రాగే అలవాటు ఉందా? అయితే మీరు మీ డైలీ కార్యక్రమంలో గోరువెచ్చని నిమ్మరసంలో పసుపు కలిపి తీసుకోవచ్చు. సాధారణంగా నిమ్మరసం శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే పసుపు పొడి కలపడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేయవచ్చు. ముఖ్యంగా మీరు రోజంతా చురుకుగా ఉండాలన్నా మరియు శరీరాన్ని రోజూ శుభ్రం చేయాలని అనుకుంటే నిమ్మరసంలో పసుపు పొడి వేసి తాగండి. మంచిది, ఇప్పుడు మీరు ప్రతి ఉదయం నిద్ర లేచిన వెంటనే వెచ్చని నిమ్మరసంలో కొద్దిగా పసుపు పొడి తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు పొందుతారో చూద్దాం. ప్రయోజనం ః 1 పసుపు పొడి లేదా నిమ్మరసం తీసుకోవడం వల్ల సాధారణంగా కొలెస్ట్రాల్ చేరడం నిరోధిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి మీరు ఉదయం ఈ పానీయం తాగి రోజు ప్రారంభిస్తే, మీరు ఊబకాయం నుండి బరువు తగ్గుతారు. 2 పసుపు పొడితో నిమ్మరసం కలిపి తాగడం వల్ల పిత్తాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం మెరుగుపడుతుంది. మీలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యకరమైన పనితీరుకు పిత్త అవసరం. ఇది శరీరం యొక్క జీవక్రియను కూడా పెంచుతుంది. ప్రయోజనం ః 3 శరీరం నుండి విషాన్ని తొలగించడానికి కాలేయం పిత్త నీటిని ఉపయోగిస్తుంది. అలాగే, పిత్తం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇంతలో, నిమ్మకాయలోని సిట్రిక్ యాసిడ్ ఆరోగ్యానికి సరైన పిహెచ్ స్థాయిని నిర్వహించడానికి సహాయపడుతుంది. నిమ్మకాయ కూడా సహజ దుర్గంధనాశని. కనుక ఇది శరీరంలోని విషాన్ని మూత్రం ద్వారా విడుదల చేస్తుంది. ప్రయోజనం ః 4 ఫ్రీ-రాడికల్స్ వల్ల కలిగే యాంటీఆక్సిడెంట్ నష్టం ఒకరి ఆరోగ్యం మరియు అకాల వృద్ధాప్యం కనిపించడానికి కారణం. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ-రాడికల్స్ ద్వారా శరీరాన్ని దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు పసుపు మరియు నిమ్మకాయలతో సమృద్ధిగా ఉంటాయి. ప్రయోజనం ః 5 మీకు ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నాయా? అలా అయితే, కేవలం నిమ్మరసంలో పసుపు పొడి కలపండి. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్ కర్కుమిన్, దీర్ఘకాలిక ఇన్ఫ్లమేటరీ డిజార్డర్ రుమటాయిడ్ ఆర్థరైటిస్ లక్షణాలతో పోరాడటానికి సహాయపడుతుంది. 6 పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ మరియు యాంటీ సూక్ష్మజీవుల లక్షణాలు ఉన్నాయి. ఈ పసుపును విటమిన్ సి మరియు పొటాషియం నిమ్మరసంతో కలిపి తాగడం వల్ల మీ శరీరానికి ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఇది తరచుగా అనారోగ్యం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రయోజనం ః 7 పసుపులోని పదార్థాలు కొలెస్ట్రాల్ స్థాయిలపై మంచి ప్రభావాన్ని చూపుతాయని వివిధ అధ్యయనాలు సూచించాయి. కానీ ఏ స్థాయిలో తీసుకోవాలో స్పష్టంగా లేదు. అయితే, మీరు కొలెస్ట్రాల్ ను నివారించాలనుకుంటే, లేదా కొలెస్ట్రాల్ సమస్య నుండి బయటపడాలంటే, ప్రతిరోజూ ఉదయం నిమ్మరసంలో పసుపు పొడి కలిపి త్రాగాలి.శ్రీ ప్రయోజనం ః 8 పసుపును తినేటప్పుడు, ఇది మెదడులోకి రాకుండా కనిపించే న్యూరోట్రోఫిక్ కారకం అనే హార్మోన్ స్థాయిని పెంచడం ద్వారా న్యూరాన్ల క్షీణతను నిరోధిస్తుంది. తద్వారా అల్జీమర్స్ వ్యాధి ప్రభావాన్ని నివారిస్తుంది. ఇది పసుపులో కర్కుమిన్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. కాబట్టి మీ మెదడు మెరుగ్గా మరియు ఆరోగ్యంగా పనిచేయాలని మీరు కోరుకుంటే, పసుపు పొడి నిమ్మరసంలో కలపండి మరియు ప్రతి ఉదయం త్రాగండి. ప్రయోజనం ః 9 ప్రతిరోజూ ఎవరైనా నిమ్మరసంతో పసుపు పొడి కలిపి తాగినప్పుడు, చర్మం పొడిబారకుండా ఉంటుంది మరియు చర్మం అందంగా కనిపిస్తుంది. పసుపులోని యాంటీఆక్సిడెంట్లు కూడా వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. కాబట్టి మీరు ఎక్కువ కాలం యవ్వనంగా కనిపించాలంటే పసుపు పొడిని నిమ్మరసంతో కలిపి తాగాలి.

# చలికాలంలో మీరు తరచుగా తుమ్ములతో బాధపడుతున్నారా? దీన్ని ఆపడానికి కొన్ని సహజ మార్గాలు ఇక్కడ ఉన్నాయి!



జలుబు, అలెర్జీ లేదా ఏదైనా వాసన కారణంగా చాలా మందికి తరచుగా తుమ్ము వస్తుంది. ఎప్పుడైనా ఈ రకమైన వరుసగా తుమ్ములు వస్తుంటాయి. కొన్నిసార్లు ఈ తుమ్ము శ్వాస తీసుకోవడానికి ఇబ్బందికి కారణమవుతుంది. తుమ్ము అనేది చికాకులు మరియు అంటు సూక్ష్మక్రిములను వదిలించుకోవడానికి శరీరం యొక్క సహజ మార్గం. ఇటువంటి ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవటానికి సహజమైన మార్గాలు ఖచ్చితంగా చేయవచ్చు. ఇది ప్రస్తుతం శీతాకాలం కాబట్టి, చాలా మంది జలుబు మరియు తీవ్రమైన తుమ్ముతో బాధపడుతుంటారు. ఈ వ్యాసం మీకు నిరంతర తుమ్ములు వస్తుంటే, వాటిని తగ్గించడానికి కొన్ని సహజ మార్గాలను వివరిస్తుంది. దీన్ని చదవండి, అనుసరించండి మరియు తుమ్మును నివారించండి. సిట్రస్ పండ్లుఫ్లేవనాయిడ్లు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, సిట్రస్ పండ్లైన నారింజ, నిమ్మకాయలు మరియు ద్రాక్షపండు వంటి వాటిలో నిర్దిష్ట మొక్కల రసాయనాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఇది శరీరంపై దాడి చేసే అవాంఛిత బ్యాక్టీరియా మరియు ఇతర అలెర్జీలతో పోరాడటానికి సహాయపడుతుంది. చలికాలం లేదా శీతాకాలంలో రోజూ ఈ పండ్లను తింటే మీ శరీరం మెరుగుపడుతుంది. జింక్ ఆహారాలుజింక్ ఆహారాలుజలుబు లేదా తుమ్ములు సమస్య ఉన్నవారికి జింక్ తినడం మంచిది. మీరు వెంటనే సమస్యను వదిలించుకోవాలని ఆలోచిస్తుంటే, జింక్ అధికంగా ఉండే ఆహారాలు లేదా సప్లిమెంట్లను తీసుకోండి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది మరియు త్వరగా నయం చేస్తుంది. ఇటువంటి జింక్ చిక్కుళ్ళు, కాయలు, విత్తనాలు, ధాన్యాలలో పుష్కలంగా ఉంటాయి. గూస్బెర్రీ గూస్బెర్రీలో యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీన్ని గూస్బెర్రీ రూపంలో లేదా రసం రూపంలో తినవచ్చు. రోజుకు రెండు, మూడు సార్లు తరచుగా తుమ్ములు వస్తుంటే గూస్బెర్రీస్ తినడం వల్ల తుమ్ముల సమస్య నుండి త్వరగా బయటపడవచ్చు. నల్ల ఏలకులునల్ల ఏలకులుసుగంధ మసాలాలలో ఒకటి బ్లాక్ కార్డమమ్(బ్లాక్ ఏలకులు) అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఈ మసాలా భారతీయ వంటలో ఉపయోగించే ఒక సాధారణ పదార్థం. తుమ్ముతో బాధపడేవారు రోజూ రెండు, మూడు నోట్లో వేసుకుని నమలాలి. నల్ల ఏలకుల నూనె చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఎందుకంటే ఇది శ్వాస మార్గంలోని శ్లేష్మం ప్రవాహాన్ని సాధారణీకరించడానికి సహాయపడుతుంది. ఈ నూనెతో సున్నితంగా మసాజ్ చేయండి. అల్లం యాంటీ సెప్టిక్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు జలుబును నయం చేయడంలో సహాయపడుతుంది. ఒక బాణలిలో నీరు ఉడకబెట్టిన తర్వాత, 3 అంగుళాల పొడవున్న అల్లం వేడినీటిలో వేసి ఉడకబెట్టి, 2 టేబుల్ స్పూన్ల తేనె వేసి నిద్రవేళకు ముందు లేదా తుమ్ములతో ఇబ్బంది పడుతున్న సమయంలో త్రాగాలి. పవిత్ర తులసి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. తులసి ఆకు శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. అందులో 1 కప్పు నీరు పోసి, 3-4 తులసి ఆకులను వేసి బాగా ఉడకబెట్టి రోజూ త్రాగాలి. మీరు 2-3 రోజులు తాగడం కొనసాగిస్తే, మీరు సానుకూల మార్పును చూడవచ్చు. వెల్లుల్లివెల్లుల్లిలోని పదార్థాలు ఇబ్బందికరమైన అలెర్జీ సమస్యతో పోరాడటానికి సహాయపడతాయి. వెల్లుల్లిలో ఒక ప్రత్యేకమైన పదార్థం అల్లిసిన్, శ్వాసకోశంలో శ్లేష్మం పెరగడాన్ని నివారిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి తుమ్ముల సమస్య నుండి బయటపడటానికి, కొన్ని వెల్లుల్లి పళ్ళ మధ్యన ఉంచండి తర్వాత బ్రష్ చేసి, శుభ్రం చేసుకోండి. గమనికజలుబు మరియు తుమ్ముల సమస్యను తగ్గించడానికి పైన పేర్కొన్నవి సహజమైన మార్గాలు. మీకు జలుబు లేదా తుమ్ముల సమస్య ఉంటే, అది వేరే సమస్యకు సంకేతం.




# వార్ 2 పాట కోసం కియారా హొయలు



హృతిక్ రోషన్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'వార్ 2' సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది. ఎన్టీఆర్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం వల్ల అంచనాలు భారీగా పెరిగిన విషయం తెల్సిందే. ముఖ్యంగా తెలుగు మార్కెట్‌లో వార్ 2 కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అత్యధిక స్క్రీన్స్‌లో ఈ సినిమాను రిలీజ్ చేయడం కోసం సితార నాగవంశీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. వార్ 2 సినిమాలో హీరోయిన్‌గా నటించిన కియారా అద్వానీ ప్రెగ్నెన్సీ కారణంగా ప్రమోషన్స్‌కి హాజరు కాలేక పోయింది. కానీ ఆమె సోషల్ మీడియా ద్వారా తనవంతుగా వార్ 2 కి ప్రమోషన్ చేస్తూనే ఉంది. వార్ 2 లోని ఆవన్ జావన్ పాట గురించి ప్రస్తుతం చర్చ జరుగుతున్న విషయం తెల్సిందే. హృతిక్ రోషన్‌కి జోడీగా కియారా అద్వానీ ఆవన్ జావన్ లో కియారా అద్వానీ, హృతిక్ రోషన్ కాంబో ఉంటుంది. ఇద్దరి డాన్స్‌కి ప్రేక్షకులు ఖచ్చితంగా ఫిదా అవుతారు అంటూ మేకర్స్ చెబుతున్నారు. అన్నట్లుగానే కియారా అందంతో పాటు, మేకింగ్ విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. కియారా అద్వానీ ఆవన్ జావన్ లో ఎలా కనిపించింది క్లారిటీ ఇచ్చింది. ఆ పాట కోసం ధరించిన ఔట్ ఫిట్ ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. పొట్టి డ్రెస్‌లో కియారా అద్వానీ భలే అందంగా ఆకట్టుకునే విధంగా ఉంది. చాలా స్మూత్ లుక్‌లో కియారా అద్వానీ ఆకట్టుకుంది. వార్ 2 సినిమాలో కియారా బికినీ ట్రీట్ ఉండబోతున్న విషయం తెల్సిందే. బికినీ ఫోటోల ముందు ఇవి పెద్దగా ప్రేక్షకులకు నచ్చుతాయా అని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. కానీ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. వార్ 2 తో కియారా అద్వానీ స్టార్‌డం రెట్టింపు కియారా అద్వానీ ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి కష్టపడుతూ వచ్చింది. ఓవర్ నైట్‌లో కియారా స్టార్‌డం దక్కించుకోలేదు. సినిమా సినిమాకు క్రేజ్ పెరిగింది. ఆమె స్టార్‌డం పెంచుకుంటూ పోయింది. ఇప్పుడు కియారా అద్వానీ యొక్క స్టార్‌డం ముందు చాలా మంది హీరోయిన్స్ సైతం నిలబడలేని పరిస్థితి. ఆమె వార్ 2 తర్వాత మరింతగా టాప్ రేంజ్‌కి వెళ్తుందనే ఉద్దేశంతో కావాలని కొందరు ఆమెపై నెగటివ్ ప్రచారం చేస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఇండస్ట్రీలో కియారా అద్వానీ ఇలా అందంగా, నటనతో మెప్పించడం వల్ల ఎన్ని ట్రోల్స్ వచ్చినా, నెగటివ్ ప్రచారం జరిగినా కూడా తట్టుకుని నిలదొక్కుకుంటుంది. అంతే కాకుండా చాలా నమ్మకంగా ఆమె ఇండస్ట్రీలో ముందుకు సాగుతుంది




# శివ కార్తికేయన్ రూటే సపరేటు..!

'అమరన్' సినిమాతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న హీరో శివ కార్తికేయన్. వీడియో జాకీ, డబ్బింగ్ ఆర్టిస్ట్ నుంచి కోలీవుడ్ స్టార్ హీరో స్థాయికి చేరుకున్న శివ కార్తికేయన్ ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా సినిమాలకు మోస్ట్ వాంటెడ్ హీరోగా పేరు దక్కించుకున్నాడు. రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాలో శివ కార్తికేయన్ చిన్న పాత్రలో కనిపించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ పాత్ర ఏంటి, ఆ విశేషాలు ఏంటి అనేది ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. మరో వైపు శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న మదరాశి, పరాశక్తి సినిమాలు ప్రేక్షకుల్లో ముఖ్యంగా అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రెండు సినిమాలు విభిన్నమైన జోనర్‌లో రూపొందడంతో రెండు సినిమాలకు అదే స్థాయిలో క్రేజ్ ఉంది. సుధా కొంగర దర్శకత్వంలో పరాశక్తి పరాశక్తి సినిమా షూటింగ్ చివరి దశకు వచ్చిందని, ఆ సినిమాతో శివ కార్తికేయన్ నట విశ్వరూపం చూడబోతున్నారు అంటూ కోలీవుడ్ వర్గాల వారు ముఖ్యంగా చిత్ర యూనిట్ సభ్యులు బలంగా చెబుతున్నారు. ఆకట్టుకునే స్క్రిప్ట్‌తో పాటు, శివ కార్తికేయన్ నుంచి ప్రేక్షకులు ఏదిఆశిస్తున్నారోదాన్నేఈసినిమాలోదర్శకురాలు సుధా కొంగర చూపించబోతున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలు పెంచేసిన విషయం తెల్సిందే. తాజాగా శివ కార్తికేయన్ ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో యంగ్ హీరోలు ఆసక్తి చూపిస్తున్న సీక్వెల్స్, ఫ్రాంచైజీ సినిమాల పట్ల శివ కార్తికేయన్ తన నిర్ణయాన్ని క్లీయర్ కట్‌గా చెప్పి అందరిని సర్‌ప్రైజ్ చేశాడు. సీక్వెల్స్ పై శివ కార్తికేయన్ క్లారిటీ శివ కార్తికేయన్



మాట్లాడుతూ... తాను సీక్వెల్స్‌కి వ్యతిరేకం అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఏ సినిమాకు సీక్వెల్ చేసే ఆలోచన లేదు. సీక్వెల్ ను చేసి విఫలం అయితే ఒరిజినల్ సినిమా స్థాయి తగ్గుతుంది. అప్పటి వరకు ఒరిజినల్ సినిమాలకు ఉన్న ఖ్యాతి తగ్గుతుంది. అందుకే ఒరిజినల్ సినిమాల స్థాయిని తగ్గించడం, వాటి గౌరవంను దెబ్బ తీయడం నాకు ఇష్టం లేదు. అందుకే ఎప్పుడూ సీక్వెల్ చేసే యోచన చేయడం లేదని శివ కార్తికేయన్ చెప్పుకొచ్చాడు. ఒరిజినల్ కథలు ఎన్నో ఉన్నాయి. వాటిని చేయడం మంచిదని, గొప్ప సినిమాలను రీమేక్ చేయడం, సీక్వెల్ చేయడం అనేది చాలా పెద్ద రిస్క్ అని, ఆ రిస్క్‌ను తాను ఎదుర్కోలేను అని శివ కార్తికేయన్ అన్నాడు.

# విశ్వంభరలో ఓ అందమైన చందమామ..




టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వస్తున్న విజువల్ వండర్ విశ్వంభర సినిమా పట్ల అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. సోషియో ఫాంటసీ జోనర్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ని యంగ్ డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మెగాస్టార్ సరసన త్రిష ప్రధాన కథానాయికగా కనిపించనుండగా, కన్నడ బ్యూటీ ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, ఇతరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు చిత్ర బృందం ఆశికా రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో ఆశికా రంగనాథ్ సంప్రదాయ దుస్తుల్లో, చందమామ లాంటి మెరుపుతో అందంగా కనిపించారు. నెక్లెస్ చేతికి గాజులు, నుదుటి బొట్టు.. మొత్తం లుక్ ఆకర్షణీయంగా, కలర్‌ఫుల్‌గా ఉండటంతో ఈ క్యారెక్టర్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఆమె గ్లామర్ యాంగిల్‌ని హైలైట్ చేస్తూ రూపొందించిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. మెగా ఫ్యాన్స్ తో పాటు సాధారణ ఆడియన్స్ కూడా ఆశికా కొత్త లుక్‌పై పాజిటివ్ కామెంట్లు చేస్తున్నారు. విశ్వంభర మూవీలో ఆశికా రంగనాథ్ కీలక పాత్రలో నటించబోతున్నారు. త్రిషతో పాటు చిరు సరసన మరో గ్లామరస్ ఫేస్‌గా ఆమె స్థానం సంపాదించుకుంది. కన్నడలో స్టార్ ఇమేజ్ ఉన్న ఆశికా, తెలుగులో విశ్వంభరతో మరింతగా క్రేజ్ సంపాదించుకునే అవకాశం ఉంది. తాజాగా విడుదలైన పోస్టర్ ఆధారంగా ఆమె పాత్ర సినిమాకు ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, త్రిష, ఆశికా రంగనాథ్ మధ్య సీన్స్ సినిమా హైలైట్ కానున్నాయని టాక్. ఇక ఈ సినిమాలో చిరంజీవికి నాలుగేళ్ల కొడుకు ఉంటాడన్న సమాచారం ఇప్పటికే బయటకు వచ్చింది. సినిమాలోని కథ, కాన్సెప్ట్ గురించి దర్శకుడు వశిష్ట ఇటీవల క్లారిటీ ఇచ్చారు. పంచభూతాలతో ఐదు లోకాల కాన్సెప్ట్‌తో సినిమా నడవనుందని, వీఎఫ్ఎక్స్ పరంగా టాలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమాల్లోనూ కొత్త ట్రెండ్ సెట్ చేయబోతుందని వెల్లడించారు. ఈ సినిమాలో, ఉడుత, రెక్కల గుర్రం వంటి క్యారెక్టర్స్‌కు కూడా స్పెషల్ ఇంపోర్టెన్స్ ఉందని టాక్. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు తుదిదశలో ఉన్నాయి. ప్రమోషన్స్ కూడా మళ్లీ స్టార్ట్ చేశారు. అక్టోబర్‌లో ట్రైలర్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**